నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

1

గురువారం | మే 02, 2024 | www.navatelangana.com

ఏఈ నుండి సీజీఎంగా ఎదిగిన ప్రభాకర్ : సీఎండీ వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఏఈ నుండి సిజిఎం స్థాయికి ఎదిగిన ప్రభాకర్ అభినందనీయులని ఎన్పీడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి హన్మకొండలోని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ కార్యాలయంలో చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్డీ) సి.ప్రభాకర్‌కు పదవీ విరమణ సన్మానోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఎండి వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభాకర్ కంపెనీకి ఎంతగానో సేవలందించారన్నారు. 35 ఏళ్ల సర్వీసులో అంకితభావంతో పనిచేశారన్నారు. ప్రతి ఉద్యోగి కుటుంబంతో కంటే ఎక్కువగా ఉద్యోగ స్థలంలోనే గడుపుతారన్నారు. ఆ అనుబంధం కలకాలం వుంటుందన్నారు. పదవీ విరమణ చేసిన తరువాత కూడా సత్సంబంధాలు పదిలంగా వుంటాయన్నారు. ప్రభాకర్ భావిజీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిఎండి వరుణ్‌రెడ్డి పదవీవిరమణ చేసిన ప్రభాకర్ దంపతులను పూలమాలవేసి శాలువా కప్పి మెమెంటోతో సన్మానించారు. అన్ని యూనియన్లు, అసోసియేషన్ నేతలు ప్రభాకర్ దంపతులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ డైరెక్టర్(హెచ్ఆర్‌డి) బి. అశోక్ కుమార్, డైరెక్టర్ (ఆపరేషన్) వి.మోహన్‌రావు, డైరెక్టర్ (ప్రాజెక్ట్) టి. సదర్‌లాల్, డైరెక్టర్ (ఫైనాన్స్) వి.తిరుపతిరెడ్డి, చీఫ్‌విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్ధన్, సిజిఎంలు టి.మధుసూదన్, కెఎన్ గుట్ట, సి.ప్రభాకర్, కిషన్,రాజుచౌహాన్, భీకంసింగ్, రవీంద్రనాథ్, జాయింట్ సెక్రటరీ కె. రమేష్, హెచ్ఆర్డీ విభాగం జీఎంలు గిరిధర్,మనోహరస్వామి, ప్రభాకర్,ఎఎస్ హేమంత్‌కుమార్, శ్రీనివాసరావు, రమణారెడ్డి, కళ్యాణ్ శేఖర్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య**



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం ఎల్‌బి కళాశాలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్‌లకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని ఏఆర్‌ఓ బల్దియా కమీషనర్ అశ్విని తానాజీవాకడేతో కలిసి డిఈఓ సందర్శించి కొనసాగుతున్న శిక్షణతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ అధికారులకు అత్యంత ముఖ్యమని, శిక్షణ పొందుతున్న ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, తొలిసారి శిక్షణ పొందుతున్న సిబ్బంది జాగ్రత్తగాపరిశీలిస్తూ అనుమానాలను నివృత్తి చేసుకుంటూ నేర్చుకోవాలని,ఎన్నిక నిర్వహణ విధానం లో భాగం గా బ్యాలెట్, కంట్రోల్ లింగ్ యూనిట్, వీవీప్యాట్ ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగివుండాలని, దీని కొరకు మధ్యాహ్నం సెషన్‌లో ప్రాక్టికల్ గా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వివిప్యాట్‌ల అమరిక నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులకు పోస్ట ల్ బ్యాలెట్ అందజేస్తామని, శిక్షణ పొందు అధికా రులు ఓటు వినియోగానికి వీలుగా ఇక్కడే ఫెలిటి టేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి సిసి కెమెరా లు అమర్చడం జరుగుతుందని, ఆయా రాజకీయ పార్టీల, పోలింగ్ ఏజెంట్‌లు కూడా ఇక్కడ అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు.

నర్సంపేట అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన పిఓ, ఏపిఓలకు బిట్స్ కళాశాలలో, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పిఓ, ఏపిఓలకు బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో శిక్షణ అందజేస్తు న్నామని డిఈఓ తెలిపారు. ఈ సందర్భంగా ఏఆర్ఓ, జీడబ్ల్యూఎంసీ కమీషనర్ మాట్లాడుతూ శిక్షణ పొందు అధికారులకు ఛాలెంజ్ ఓటు టెండర్ ఓటు టెస్ట్ ఓటుపై ప్రత్యేక దృష్టి సారించాలని, మాక్ పోల్ నిర్వహణ తీరుపై అవగాహన కలిగి ఉండాలని,సిబ్బంది 12(ఏ) ఫారంను హెల్ప్ డెస్క్‌లో అందజేయాలని సూచించారు. శిక్షణ లో భాగం గా ఉదయం 300, సాయంత్రం 300 మంది పిఓలు, ఏపిఓలు శిక్షణ పొందినట్లు అధికారులు తెలియజేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో నోడల్ అధికారి బాలకృష్ణ, తహశీల్దార్ నాగేశ్వర్ రావు, డీఎల్ఎంటీలు కృష్ణారెడ్డి, కల్పన, ఏఎల్ఎంటిలు సందీప్‌కుమార్, కనకయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్‌సీలను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ గోడౌన్ లోని ఈసీఐఎల్ నుండి అదనంగా స్వీకరించిన బ్యాలెట్ యూనిట్లను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఈసీఐఎల్ ఇంజనీర్లచే మొదటి విషపరిశీలన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 42మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున మూడు బ్యాలెట్ యూనిట్‌లను ఉపయోగించవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఎన్నికల కమిషన్ ఈసీఐఎల్ నుండి అదనంగా పంపిన వేయిబ్యాలెట్ యూనిట్ల జిల్లా కేంద్రంలోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గలవేర్ హౌస్ కేంద్రానికి చేరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పర్యవేక్షకులు నారాయణ, వరంగల్ తహశీల్దార్ రంజిత్, వివిధ పార్టీల నాయకులు రాజేష్ అనిల్ రజనీకాంత్, ఫైజుద్దీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు కనీస మద్దతు ధర చట్టం : ఎమ్మెల్యే కడియం

- **కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి**



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే పంటలకు కనీస మద్దతు ధర చట్టం తీసుకువస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశం ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ కావ్య పర్వతగిరిలో పుట్టి, పెరిగి, చదువుకొని వర్ధన్న పేటకు వచ్చివైద్యురాలిగా ఈ ప్రాంత ప్రజలకు సేవలందించిందన్నారు. కావ్య వంద శాతం స్థానికురాలన్నారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ఓటమి భయంతో చిల్లర మాటలు మాట్లాడుతున్నాడన్నారు. పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. రైతుల భూములు లాక్కొని, రియల్‌ఎస్టేట్ వ్యాపారులతో కలిసి వెన్సింగ్‌లు, మండలానికి ఒక గెస్ట్‌హౌజ్ ఏర్పాటు చేసుకున్న 'అరూరి'కి మరోసారి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గ ప్రజలు కుర్చీ మడతపెట్టి కొడితే అటు 'ఎర్రబెల్లి'కి ఇటు 'అరూరి'కి దిమ్మతిరిగిపోయిందన్నారు.మనువరాలు వయసున్న అమ్మాయి చేతిలో ఓడిపోయిన 'ఎర్రబెల్లి' ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారన్నారు.

కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక పేద మహిళలకు ఏడా దికి రూ. 1లక్ష ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. కిసాన్‌న్యాయ్ పేరిట రైతులను ఆదుకుంటామన్నారు.

కావ్యను గెలిపించాలి : ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేసిందని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు కోరారు. అవినీతి, భూకబ్జాలకు పాల్పడి ఈ నియోజకవర్గంలో ఓడిపోయిన అరూరి రమేష్ మళ్లీ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని, ఓటుతో మరోమారు బుద్ధి చెప్పాలన్నారు. బిజెపి పదేండ్లపాటు అధికారంలో వుండి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. అభివృద్ధి చేయకపోగా, మతాల మధ్య విద్వేషాలను రెచ్చకొట్టి ఓట్లుపొందే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇటువంటి బిజెపిని, రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో వుండి నాశనం చేసిన బిఆర్ఎస్‌లను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు.

ఆడబిడ్డగా ఆశీర్వదించండి : డాక్టర్ కావ్య

మీ ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించాలని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసే అవకాశం వచ్చిందని, నన్ను ఇక్కడ ఎంపిగా గెలిపించడం ద్వారా రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. ఎంపిగా నన్ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో వుండి సేవలందిస్తానన్నారు. అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు చేసిన బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ తన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే బిజెపిలో చేరాడన్నారు. బిజెపి రైతుల సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి ఓబిసి ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటస్వామి, డిసిసిబి ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ అంగోత్ అరుణ, సత్యం, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమావేశంలో విభేదాలు బహిర్గతం

కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలపాటు జెండా మోసిన నేతలను విస్మరించి ఇప్పుడిప్పుడు పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యతనివ్వడాన్ని పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే నాగరాజును నిలదీశారు. సదరు కార్యకర్తలను ఎమ్మెల్యే శాంతింపచేసే ప్రయత్నం చేసినా వినకపోవడంతో సమావేశాన్ని ముగించారు. వరంగల్ డిసిసి అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఆమె భర్త సీనియర్ నేత వరద రాజేశ్వర్‌రావు ఈ సమావేశానికి దూరంగా వుండడం గమనార్హం. వీరి వర్గానికి చెందిన నేతలే సమావేశంలో గలాట సృష్టించే ప్రయత్నం చేశారని పలువురు నేతలు తెలిపారు.

కడియం, తెల్లంకు హైకోర్టు నోటీసులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కౌంటర్ దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటిషన్‌ను ప్రభుత్వం తరపు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈనోటీసుల వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే కెపి.వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 5కు వాయిదా వేసింది.

హక్కులు కాపాడేది బీఆర్ఎస్సే : ఎర్రబెల్లి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ హక్కులు కాపాడేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఒక ఉద్యమకారుడికి, ఇద్దరు మోసగాళ్ల మధ్య జరుగుతున్న పోటీగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభివర్ణించారు. బుధవారం వర్ధన్నపేట నియోజకవర్గంలోని చెన్నారం, నల్లబెల్లి, ఉప్పరపల్లి, రాంధన్‌తండా, కట్ర్యాల, ఇల్లంద, బండౌతాపురం, దమ్మన్నపేట, రామవరం, కొత్తపల్లి గ్రామాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎర్రబెల్లి దయాకర్‌రావు, బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ మార్పు అనగానే కాంగ్రెస్‌కు ఓటేశారని, రుణ మాఫీ అయ్యిందా ? రైతు బంధు వచ్చిందా ? మార్పు కావాలనుకున్నరు.. కాని ఏమైందిప్పుడు.. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపిస్తుందన్నారు. కడియం శ్రీహరి బిఆర్ఎస్‌కు మోసం చేశారని, ఆయనకు శాశ్వత రాజకీయ సమాధి తప్పదన్నారు. బిజెపిలో చేరిన అరూరి రమేష్ వర్ధన్నపేట ప్రజలను మోసం చేసిండన్నారు. మోసం చేసిన వాళ్లిద్దరికీ ఓటుతో సమాధానం చెప్పాలన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.



ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

- **ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్**



నవతెలంగాణ-వరంగల్

పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండా రి స్వాగత్ రణ్వీర్‌చంద్ అన్నారు. బుధవారం ఎల్‌బి కళాశాల ఆవరణలో గల జయాపసేనాని ఆడి టోరియంలో మైక్రోఅబ్జర్వర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు పాల్గొని సమర్థవంతంగా నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ జరగబోయే లోక్‌సభ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా మైక్రో అబ్జర్వర్లకుకేటాయించిన పోలింగ్ కేంద్రంలోని ప్రతి అంశాన్ని సునిశితంగా పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్లు వారి విధులను అంకితభావంతో నిర్వహిస్తునే పోలింగ్‌బృందంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అవ సరం మేరకు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ టీంకు తగు సూచనలు చేయవచ్చునని తెలిపారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటన లు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటింగ్ తరువాత ఓటరు తాను ఓటు ఎవరికి వేశాననే విషయాన్ని బయటపెట్టకుండా చూడాలన్నారు. వారికి కేటాయించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రం లో కనీస వసతులు ఉండేలా చూడాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే క్రమంలో ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ అధికారులు మైక్రో ఆబ్జర్వర్ లు సమ ర్పించే నివేదికలు అత్యంత కీలకంగా ఉంటాయని స్పష్టం చేశారు. మాక్ పోలింగ్ పూర్తయిన తర్వాత వాటిని క్లియర్ చేయకుండా ఎన్నిక ప్రక్రియ మొదలు పెట్టకూడదని ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా ఎన్నికలు జరగాలన్నారు. ఎన్నికలు సజావుగా జరగడానికి పోలింగ్ ఏజెంట్ ల సహకారం అవసరమని,ఎన్నికల నిర్వహణకు చెందిన ఏర్పాట్లను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసుకొని సన్నద్ధం గా ఉండాలని ఆదేశించారు.

అవస రం మేరకు మైక్రో అబ్జార్వర్లు పోలింగ్ కేంద్రం లో రిసెప్షన్ ప్రక్రియలో పూర్తి సమయం కేటాయించేలా సిద్ధం గా ఉండాలని, మైక్రో అబ్జార్వర్ల అవగాహన కోసం రూపొందించిన ప్రశ్నావళి లోని 18 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంటుందని, అట్టి అంశాల పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండడం వల్ల ఎన్నికల ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. ఈ సంద ర్భంగా శిక్షకులు మైక్రో అబ్జర్వర్‌లకు వారు నిర్వర్తించు విధి, విధానాల ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో నోడల్ అధికారి బాలకృష్ణ, కల్పన, ఎల్డిఎం రాజు, డిఎల్ఎంటిలు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఘనంగా మే డే వేడుకలు





నవతెలంగాణ-కాశిబుగ్గ

138వ మే డే వేడుకలను బుధవారం వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ అనుబంధ సంస్థ ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వరంగల్ బట్టల బజార్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో రోజుకు ఎనిమిది గంటల పనిదినంకై కార్మికులు పోరాడి సాధించుకున్నట్లు తెలిపారు. కార్మికుల శ్రమను దోచుకునే వారని ,దోపిడి బానిసత్వంలోకి నెట్టబడిన కార్మిక వర్గము దారిద్రపు జీవితం నుంచీ బయటపడేందుకు కార్మిక వర్గం ఒక్కటై దోపిడి వర్గంపై పోరాటం చేసారని అన్నారు. కారల్ మార్క్స్ అందించిన 'పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ల తప్ప' అనే సమరనినాదంతో కార్మిక వర్గం ఒకటై పోరాడిన దినమే మేడే అని అన్నారు. కార్మిక వర్గం ఎంతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో నాలుగు కోడ్ లు తెస్తు కార్మికులు మరోసారి బానిసత్వంలోకి నెట్టే పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు యాజమాన్యం అనుకూలంగా చట్టాలను తిరుగదోడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే బిజెపి పాలిత రాష్ట్రాల్లో 8 గంటల పని దినంకు తూట్లు పొడిచి 12గంటలు అమలు చేస్తున్నారన్నారు. కార్మికుల కనీస హక్కులైనా కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పిఎఫ్ వంటి కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం 26 వేలరూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వీరన్న, శంకర్ యాదగిరి, ప్రభాకర్, రవీందర్, మహబూబ్ మల్లేశం సదానందం యాకూబ్ పాషా రాజ్‌కుమార్, వాణి, చీర కవిత, జన్ను ప్రకాష్, బిక్షపతి, ఉపేందర్, రాఘవరెడ్డి, జన్ను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గానికి విముక్తి పోరాటమే మేడే : సీహెచ్.రంగయ్య

నర్సంపేట : కార్మిక వర్గానికి మేడే పోరాటమే విముక్తి కలిగించిందని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు.బుధవారం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. 11 సెంటర్‌లలో మేడే జెండాను ఎగరవేశారు. వరంగల్ రోడ్డు కూడలిలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన మేడే సభలో ముఖ్య అతిథిగా రంగయ్య మట్లాడారు. చికాగో నగరం పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం సాగిన వీరోచిత పోరాటంలో అనేక మంది కార్మికులు అసువులు బాసారన్నారు. నాడు కార్మికుల హక్కులకు గుర్తింపుగా ఎర్ర జెండా వెలిసిందని ఆ పోరాట ఫలితమే కాలక్రమేణ 8గంటల పని దినాలు సాధింపబడిందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు దారాధత్తం చేస్తుందని విమర్శించారు. కార్మికుల శ్రమ దోపిడి పెరిగిందని పెట్టుబడిదారి వర్గాలకు కార్మికుల శ్రమను అదనంగా దోచిపెడుతుందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం పెంచకపోవడంతో కార్మికుల కుటుంబాలు జీవన స్థితి దయనీయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.రాజకీయ పబ్బం కోసం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను జో కొడుతుందన్నారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం వెంపర్లాడకుండా ప్రజలు దీర్ఘకాళిక సమస్యల సాధనకై రాబోయే రోజుల్లో విప్లవాన్ని జయప్రదం చేయాలన్నారు. ఇందుకోసం మేడే స్ఫూర్తిగా తీసుకొని హక్కులను కాపాడే కార్మిక వర్గానికి రాజ్యాధికారాన్ని ఇస్తే సమస్యలన్ని పరిష్కారమౌతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీద బాలకృష్ణ, కందికొండ రాజు, హన్మకొండ సంజీవ, రుద్రారపు లక్ష్మీ, శాఖకార్యదర్శిలు ఇప్ప సతీష్, ఎండీ. ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, కలకోటి అనిల్, జగన్నాథం, కార్తీక్, ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర, యాకలక్ష్మీ, ఐటీపాముల వెంకన్న, కొండి మల్లన్నర, దాసరి నరేష్, ప్రశాంత్, రజిత, చందు, లక్ష్మీనారాయణ, ప్రియాంక, గోపి, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల రక్తంతోనే దేశాభివృద్ధి

- **దళిత గిరిజనులకు కరువైన ఉపాధి**
- **సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు రత్నమాల**

నవతెలంగాణ-వరంగల్



కార్మికుల రక్తంతోనే దేశం అభివద్ధి చెందుతున్నదని సీపీఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి రత్నమాల అన్నారు.మేడే ఉత్సవాల్లో భాగంగా ఖిలావరంగల్ తూర్పు కోటలోని బిల్లా సుధాకర్ స్తూపం వద్ద జెండా ఎగరవేసి అమరుడైన బిల్లా సుధాకర్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ మే1న అమెరికాలోని చికాగో నగరంలో వేల మంది కార్మికులు 18 గంటల నుండి 16 గంటల వరకు శ్రమించినా శ్రమకు తగ్గ ఫలితం లేదని సమాన పనికి సమాన వేతనాలు కావాలని, ఎనిమిది గంటల పనిదినం కావాలని, పోరాడుతున్నా కార్మికులపై విచక్షణారహితంగా కాల్పులు జరుపగా ఏరులై పారిన ఆ రక్తంలో తమ అంగీలను చింపి ఇదే ఎర్రజెండా అని ఎగురవే శారని అన్నారు. నాటి పోరాటం పాలకవర్గం మెడలు వంచి కార్మి కులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు. కార్మికులు చిందించిన రక్తంలోనే ఈ దేశం ఎంతో కొంత అభివద్ధి చెందిందని అన్నారు.

బీజేపీ ప్రధాని మోదీ కార్పొరేట్ శక్తులైన అదాని, అంబానీలకు కట్టబెట్టిందన్నారు. పోస్టల్ టెలికం రైల్వే విద్యుత్తు బ్యాంకులో విమానయానాలను, ప్రకతి వనరులను సైతం పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పజెప్పిందన్నారు. మరోపక్క పేదరికం నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని ఉపాధిదొరకక కార్మికులు వలసలు వెళ్ళవలసి వస్తుందన్నారు. అసంఘటిత కార్మికులకు రూ.26 వేలు ఇవ్వాలని మున్సిపల్, ఆశ, అంగన్వాడిరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వెంటనే రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తర్వాత తగరపు వేణు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్లనే ఇంటర్, డిగ్రీ చేసిన యువత ఉపాధి లేక రిక్షాలు నడపడం మున్సిపల్ లో మోరీలు తీస్తున్నారని అన్నారు. దళిత గిరిజనులకు కనీస ఉపాధి లేదని ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరవకుంటే అధోగతి తప్పదన్నారు.

ఈ కార్యక్రమంలో మేకల అశోక్, మైకేల్, ఎల్లన్న ,శేఖర్, బిక్షపతి, రవీందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | మే 02, 2024 | www.navatelangana.com

కార్మికుల శ్రమతో వచ్చే అదనపు విలువ పంపిణీ జరగాల్సిందే

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-హనుమకొండ

కార్మికులు తమ రక్తం దార పోసి శ్రమిస్తే వచ్చే అదనపు లాభం ద్వారానే పెట్టుబడుదారులు సంపద పోగేస్తున్నారని కార్మికుల అదనపు విలువ పంపిణీ జరగాల్సిందేనని సిపిఎం జిల్ల కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. బుధవారం మే డే పురస్కరించుకుని రామ్‌నగర్‌లోని సీపీఎం జిల్లా కార్యాలయం లో 138వ మే దినోత్సవ కార్యక్రమం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన జరిగింది. సీపీఎం సీనియర్ నాయకులు కల్లెపు వెంకటయ్య జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినం తీసుకురావడం అంటే శ్రామికుల శ్రమను దోపిడి చేయడమేనని ముమ్మాటికి



ఇది పెట్టుబడుదారులకు కొమ్ముగాయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షకుల జీవితాలతో చలగాటమాడుతుందని అన్నారు. మే డే దినోత్సవ సందర్భంగా బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా ఉందనడానికి నిదర్శనం ఉపాధి హామీలో బడ్జెట్లో నిధులు తగ్గించటం అన్యాయమన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మత ఉన్మాద బిజెపి నీ ఓడించి ఎన్నికలలో మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగ ప్రకారం పాలించే పార్టీలు కాంగ్రెస్ కమ్యూనిస్టులు ఒకే వేదికపై వచ్చి ఇండియా కూటమి ఏర్పడిన అభ్యర్థులను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సారాంపెల్లి వాసుదేవ రెడ్డి, టి ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వంకుడోతు వీరన్న, మంద సంపత్, డి తిరుపతి నాయకులు ,సీతారాం, వల్లెపు లింగమూర్తి, రాజు, కుమారస్వామి, ఎం.రమ, అనుబంధ సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్



నవతెలంగాణ-హనుమకొండ

మే డే స్ఫూర్తిని పురస్కరించుకొని సమాజంలోని కార్మికులందరూ తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్ పిలుపునిచ్చారు. బుధవారం మే డే సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లోని జిల్లా ఆఫీసులో సుందరయ్య గారి 111వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంద సంపత్ మాట్లాడుతూ ఈ తరం యువతకి సుందరయ్య జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ప్రపంచవ్యాప్తంగా మే డే కా ర్యక్రమాన్ని కార్మికుల ఐక్యతని, కార్మికుల హక్కులు, కార్మికుల వ్యతిరేక విధానాలని గుర్తు చేసుకుంటూ కార్మికులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని నిర్వహించే 'మేడే' నే కార్మికుల పండుగ దినోత్సవం గా కార్మికులు భావిస్తారని అన్నారు. కానీ ఈరోజు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జయంతి కార్యక్రమం కూడా జరుగుతుందని భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో 14 సంవత్సరాల బాలునిగా పాల్గొని భారతదేశం స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రజలందరూ ఎలా జీవించాలి అని తన చివరి శ్వాస ఉన్నంతవరకు కమ్యూనిస్టు ఉద్యమంలో కార్మికుల, కర్షకుల శ్రామికుల, వ్యవసాయ కూలీల, రైతు కూలీల, సమస్యల కోసం కనీస వేతనం కోసం వారి యొక్క కుల వివక్షత అంటరానితనం నిర్మూలించబడాలని ఆకాంక్షించారు.

అనునిత్యం తన జీవితాన్ని త్యాగం చేసి సుందర్ రామిరెడ్డి గా ఉన్న పేరును సుందరయ్య.. గా మార్చుకొని సమాజ హితం కోసం తాను పిల్లలను కంటే ఎక్కడ స్వార్థం వస్తుందో అని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొని తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన నిస్వార్థ ,పరుడైన సుందరయ్య గురించి ఎన్నిచెప్పినా తక్కువనే అని కొనియాడారు. దళితులని మంచినీళ్ళ బావిలా దగ్గరికి రానివ్వకుండా అలాగే కూలి వేతనం సరియైన పాత్రతో ఇవ్వని పరిస్థితులు తన ఇంటి నుండే జరుగుతున్న వివక్షత రూపాలని దష్టిలో పెట్టుకొని మొట్టమొదటగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని భారతదేశంలో నిర్మాణం చేపట్టి శ్రామికుల కోసం, కష్టజీవుల, కోసం ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ పార్లమెంటుకు సభ్యునిగా సైకిల్ మీద వెళ్లి ఎంతో మందికి ఆదర్శవంతంగా జీవించిన తన జీవితం ఇప్పుడున్న యువతకి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ఉండాలని అన్నారు. అప్పుడు మాత్రమే కష్టజీవులు, కార్మికులు, ఐక్యంగా ముందుకు సాగుతారని

ఈ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సరైన అవగాహనతో పోరాటాలని రూపకల్పన చేసి కార్మికుల హక్కులను సాధించుకోవడం కోసం సుందరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి హర్షం రామ్ కి ,జిల్లా కమిటీ సభ్యులు కోడేపాకసదానందం తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గ ద్రోహి మోడీని ఓడించండి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వాసుదేవరెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ



మేడే స్ఫూర్తితో కార్మిక వర్గ ద్రోహి మోడీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం హన్మకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా బుధవారం సీపీఎం ఆధ్వర్యంలోని పీఎఫ్ సెంటర్, 964 గుడిసెసెంటర్లలో జెండా ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కా ర్మిక హక్కులను,చట్టాలను నేడు కేంద్రంలో అధికారం లో ఉన్న మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. అన్ని రకాల నిత్యావసర ధరలు పెంచి పేదలు, సామాన్యులు బతకలేని పాలన సాగిస్తున్నారాన్నారు. దేశానికి అన్నంపెట్టే రైతులను సైతం రోడ్డున పడేసే చట్టాలు తీసుకొస్తుందన్నారు. దేశాన్ని దోపిడీ దార్లుకు, పెట్టుబడి దారులకు దోచుకోవడానికి అనుగుణంగా పాలన సాగిస్తుందన్నారు. మేడే స్ఫూర్తితో హక్కులు సాధన కోసం, చట్టాలను కాపాడుకోవడం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

కార్మిక హక్కులను, చట్టాలను కాలరాస్తున్న కేంద్రంలో మోడీని రాష్ట్రంలో మోడీకి ఓడించాలని, కార్మిక హక్కులు కోసం అండగా నిలబడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలకుంటా యకయ్య ఎన్నాం వెంకటేశ్వర్లు, పల్లకొండ శ్రీకాంత్, స్రవంతి, శ్వేతా, చామంతి, కుమారస్వామి, సతీష్, స్రవంతి, నవత పాల్గొన్నారు.

లేబర్ కార్డు సభ్యులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో కాజీపేట సిఎస్సి హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో మేడే ను పురస్కరించుకొని బుధవారం లేబ ర్ కార్డు సభ్యులకు ఉచిత రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది కిషోర్, అనిల్,రాజశేఖర్, సందీప్ లు మాట్లాడుతూ 40 మంది కార్మికులకు రక్త, మూత్ర పరీక్షలు, ఈసీజీ తో పాటు 8 రకాల పరీక్షలను ని ర్వహించినట్లు తెలిపారు. టెస్ట్ రిపోర్టులను అతి త్వరలో పరీక్ష చేయిం చుకున్న వారికి అందజేస్తామని తెలిపారు. కార్మికులు తమ ఆరోగ్య రక్షణకై ఇలాంటి ఉచిత రక్త పరీక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ పొదుపుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-దామెర



తెలంగాణ విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ భద్రత, పొదుపుపై బుధవారం మండల కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల సబ్ డివిజనల్ ఏడిఈ జ దేవేందర్, ఏఈ గుర్రం రమేష్, సబ్ ఇంజినీర్ సిహెచ్.చందన పాల్గొని మాట్లాడుతూ తెగిన విద్యుత్ తీగలను, వర్షాల కారణంగా విరిగిన స్తంభానికి తాకరాదన్నారు. అనుమతి లేని వ్యక్తులు డిటిఆర్ ట్రాన్స్‌ఫార్మర్, ఫీజులు, వైర్లు మార్చరాదన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, లైన్మెన్లు మనోహర్, సురేష్, రవీందర్ జేఎల్ఎంలు రమేష్, కృష్ణ, రాజశేఖర్, అన్‌మ్యాన్డ్ సిబ్బంది పాల్గొన్నారు.క

విద్యార్థులు తమ తల్లిదండ్రులతో ఓటు వేయించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-హన్మకొండ

విద్యార్థులు ఓటుహక్కుకలిగిన మీ తల్లిదండ్రులతో ఎన్నికల్లో తప్పకుండ ఓటును వినియోగించునేలా చైతన్యవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.సోమవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని షైన్ జూనియర్ కళాశాలలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటుహక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులే కాకుండా తమ చుట్టుపక్కల ఉన్న ఓటర్లు ఎన్నికల్లో ఓటు వేసేవిధంగా చైతన్యవంతం చేయాలన్నారు. ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటును ఎన్నికల్లో ఓటర్లు వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటునమోదు చేసుకుని తప్పకుండా ఓటు వేయాలన్నారు.ఎన్నికల్లో ఓటింగ్‌శాతాన్ని పెంచేందుకు యువత, విద్యార్థులు తమవంతు కృషి చేయాలన్నారు. మే 13న జరగనున్న ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వేసవి దృష్ట్యా తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతోపాటు మిగతా సౌకర్యాలను కల్పిస్తు న్నట్లు పేర్కొన్నారు. ప్రతి రెండు కిలోమీటర్ల దూరంలోపు పోలింగ్ కేంద్రా లను ఏర్పాటు చేశామన్నారు.

విద్యార్థులు యువత ప్రజాస్వామ్యానికి అంబాసిడర్లుగా పనిచేసి ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు తమ వంతుకృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ విద్యార్థులే భావి భారత పౌరులు కనుక మీ పరిధిలో ఉన్న ప్రతి ఓటరును ఎన్నికల్లో ఓటు వేసే విధంగా చైతన్య పరచాలన్నారు. ప్రజాస్వామ్య మనుగడకు విద్యార్థులు తమ వంతు కృషి చేయాన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఓటు వినియోగంపై నాటిక, నృత్య రూపకాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు పాల్గొంటున్న మాక్‌పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఎన్నికల్లో ఓటర్లు తప్పకుండా ఓటువేసే విధంగా తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓగోపాల్, డిఇఓ డాక్టర్ అబ్దుల్ హై, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, కళాశాల చైర్మన్ మూగలకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎన్నికల కంట్రోల్ రూంను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు





నవతెలంగాణ-వరంగల్

కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న సమీకత కంట్రోల్ రూమ్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ. దిలీ బన్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా దిలీబన్ స్టాటిక్ సర్వే లెన్స్, వీడియో సర్వేలెన్స్ బందాల లైవ్ స్ట్రీమింగ్ ను పరిశీలించి కంట్రోల్ రూమ్ పనితీరును అడిగి తెలుసుకొని పలు సలహాలు, సూచనలు చేశారు. సమగ్ర కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిం చే తీరు ను, పరిశీలించగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు 143 ఫిర్యాదులు, సి విజిల్ ద్వారా 41, సోషల్ ఎలక్ట్రా నిక్ మీడియా ద్వారా 1, రాతపూర్వకంగా 3, ఎన్ జిఎస్ పోర్టల్ ద్వారా మొత్తం 817 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించడం జరిగిందని నోడల్ అధికారి పుష్ప వ్యయ పరిశలకులకు వివరించా రు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నిక ల లో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మాని టరింగ్ కమిటీ సర్టిఫికేషన్ ద్వారా చేసే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రకటనలు డీఏవీపీ, డీఐపి ఆర్ రేట్లు, ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు, సోషల్ మీడియా, ఫేక్ న్యూస్, పెయిడ్ న్యూస్ వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే సామాజిక మాధ్యమాలలో జరిగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సోషల్ మీడియా సెల్ యాక్టివ్ గా పని చేస్తుందని ఇదే విధంగా ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తయ్యే వరకు కొనసాగించాలని, ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ కేబుల్ ఛానళ్లలో వచ్చే ఆయా రాజకీయ ప్రకటనలు, రాజకీయ ప్రచారాల వివరాలను ఎప్పటిక ప్పుడు రికార్డ్ చేసుకోవాలని అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీనివాస్, జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, పుష్ప, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంసీఎంసీ కంట్రోల్ రూమ్ పరిశీలన

సుబేదారి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ తో పాటు మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెంటర్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు దిలీబన్.ఎ. బుధవారం పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన సీ విజిల్, 1950 లకు వచ్చిన ఫిర్యాదుల గురించి ఎన్నికల వ్యయ పరిశీలకులు దిలీబన్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, సోషల్ మీడియాల గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సెంటర్, ఎంసీఎంసీలను సందర్శించి వాటి కార్యకలాపాలను గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు దిలీబన్ సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వైవి.గణేష్, జెడ్పీ సీఈవో విద్యాలత, సమాచార పౌర సంబంధాల శాఖ ఏడీ భానుప్రసాద్, డీసీవో నాగేశ్వర్ రావు, కంట్రోల్ రూమ్ ఇంచార్జి శంకర్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరోగమన దిశలో మోడీ ఆర్థిక విధానాలు : ఆచార్య కూరపాటి



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గత పదేళ్లుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలుపరిచిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విధానాలతో 90శాతం ప్రజలు అస్తవ్యస్తానికి గురైనారని రాష్ట్ర ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్, ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం, దూరవిద్య కేంద్రంలోని పూలేప్రాంగణంలో ప్రజాసంఘాలు, ఉద్యమకారులు, ప్రజాస్వామ్యవాదులు సంయుక్తంగా రూపొందించిన ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం, సామాజిక న్యాయాన్ని కాపాడుకుందాం, కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం అనే రెండు పేజీల కరపత్రం ప్రజా సంఘాల రాష్ట్ర వైస్‌చైర్మన్, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షతన ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంగాని మల్లేశ్వర్ మాట్లాడుతూ ఓబీసీల కులగణన చేస్తామని గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం ఓబీసీల కులగణన చేయకుండా తాత్సారం చేసిందని,55శాతం ఉన్న ఓబీసీలు కన్నెర్ర చేస్తే వచ్చే ఎన్నికల్లో మూల్యం చెల్లించడం తథ్యమన్నారు. అణగారిన వర్గాలు మోడీకి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అందుకోసం అంబేద్కర్ ఇచ్చిన ఆయుధం ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ గునిగంటి శ్రీనివాస్,పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందామల్లయ్య, పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డాక్టర్ కొట్టే భాస్కర్, డాక్టర్ మందా వీరాస్వామి, డాక్టర్ వంగలసుధాకర్, బిక్కునాయక్, డాక్టర్ సుదయ్యలు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ధర్మసాగర్



మండలంలోని కరుణాపురం గ్రామల్లోని విద్యానికేతన్ జూనియర్ కళాశాలలో 1996-1998 బ్యాచ్ చెందిన ఇంటర్మీడియెట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ ధన్‌పాల్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థి జీవితం తిరిగి రానటువంటిదని, నేటికి 24 సంవత్సరాల తర్వాత వారి గత స్మృతులను స్మరించుకొనుటకు ఏర్పాటుచేసి ఆత్మీయ సమ్మేళనం చాలా సంతృప్తికరంగా ఉందన్నారు. విద్యనుఆ రోజుల్లో సక్రమంగా అందించాలంటే కనీస మౌలిక వసతులు లేకుండా ఉండేవికావని గుర్తు చేశారు. అందుకు విరుద్ధంగా ఈ రోజులలో విద్యను ప్రతి ఒక్కరు కొనుక్కోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజులలో గురువులను దైవంగా భావించే వారని, నేటితరం విద్యాసంస్థలను, గురువులను కించపరిచే విధంగా వ్యవ హరిస్తున్న తీరును గుర్తుచేస్తూ బాధపడ్డారు. గతంలో వారు చేసిన తీపి జ్ఞాపకాలను ఈ సందర్భంగా నెమరు వేసుకున్నారు.

అనంతరం గురువులను శాలువాలకు మెమొంట్లతో పుష్పగుచ్ఛాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రంగారెడ్డి, జైపాల్, రవీందర్, అరుణ, విజయ కుమారి, కలకోట యాదగిరి, పూర్వ విద్యార్థులు జంబు రవీందర్, పుట్ట నవీన్, రూప, క్రిస్టఫర్, కొత్తపల్లి రవీందర్, కనకం రమేష్, రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను, మే డే స్ఫూర్తిని కాపాడాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బద్దం వెంకటరెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

పనిగంటల కోసం జరిగిన పోరాటంగా మే డే నుంచి కార్మికులు అందరూ స్ఫూర్తిని పొందాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బద్దం వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మే డే సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, హక్కుల సాధన కోసం పోరాటాలే మార్గమన్నారు. ఇంకా ఈ మే డే ఉత్సవాల్లో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవీందర్ రాజు, తాటి కాయల కుమార్, పెండెం రాజు, సి.సుజన్ ప్రసాదరావు, జిల్లా బాధ్యులు సదాశి వరెడ్డి, వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి డి.కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సిహెచ్. లింగారావు, సిఎస్ఆర్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక హక్కులకై నిరంతరం పోరాడుదాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హనుమకొండ

దేశంలోప్రజలను పట్టిపీడించే దోపిడీదారుల రాజ్యం పోయి దేశ సంపద సృష్టిస్తున్న కార్మికుల రాజ్యాం కొరకు నిరంతరం పోరాడుదామని కార్మిక కర్షక హక్కులకై నిరంతరం కృషి చేద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. బుధవారం మేడే సందర్భంగా హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్యాలయం వద్ద హమాలి కార్మికులతో మే డే జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కార్మికులు కర్షకులు ఈ దేశ నిర్మాతలని వారి హక్కులను బీజేపీ కాలరాస్తుందని ఈ ఎన్నికల్లో పతనం కాక తప్పదని హెచ్చరించారు. అమెరికా నగరం చికాగో పట్టణంలో లక్షలాదిమంది కార్మికులు 12 గంటల పని విధానం రద్దయ్యే వరకు పోరాడి వేలాది మంది కార్మికులు ఆత్మబలిదానం చేసిన రోజు మే డే దినోత్సవం అని తెలిపారు. సమస్త ప్రజలకు మేడే శుభాకాంక్షలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం కార్మికుల చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో కార్మిక, కర్షకరాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందని అన్నారు. సీఐటీయూ నిరంతరం కార్మిక సమస్యలపై పోరాటాలు చేస్తుందని నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా హరించి యాజమాన్యాలతో వ్యవహరిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తుందని తీవ్రంగా విమర్శించారు. దేశంలో మతం, కూటం మధ్య విభేదాలు సృష్టిస్తూ ఎన్నికల్లో బ్ధి పొందాలని చూస్తుందని దీనిని కార్మికవర్గం ఐక్యం వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్‌లను తీసుకువ చ్చింది వీటిని రద్దు చేసేంతవరకు మే డే స్ఫూర్తితో ఉద్యమించాలని రాగుల రమేష్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కే.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జి.రాజు, నాయకుడు కే.విజయ్, వీ.నరేష్, ఎల్.గణేష్, బి.కుమార్, బి.కిషోర్ లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షపాతి కేసీఆర్ : దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల పక్షపతి అని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ , వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌లు అన్నారు. లష్కర్ బజార్ హమాలీలు, ప్లంబర్ అసోసియేషన్స్, న్యూశాయంపేట పెద్దమ్మకుంట వద్ద నిర్మించిన కార్మిక భవన్‌లో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూకార్మికుల పక్షపాతి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హనుమకొండ నగరంలో కార్మికుల కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు.రూ.2 కోట్లు కార్మిక భవనానికి గత ప్రభుత్వం హయాంలో నిధులు మంజూరు చేశారు. ఈ ప్రభుత్వం ఆ నిధులు రాకుండా అడ్డుకుంటోంది కార్మికుల పక్షాన నిధుల మంజూరుకు కొట్లాడతానన్నారు. ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ జనార్దన్ గౌడ్, కార్మిక సంఘాల నాయకులు పుల్లా శ్రీనివాస్, ఎంజాల మల్లేశం, కొమురయ్య, రవి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

డిస్నీల్యాండ్ విద్యార్థులకు అదనపు కలెక్టర్ అభినందన



నవతెలంగాణ-దామెర

పదవ తరగతి ఫలితాల్లో 4 రాష్ట్రస్థాయి ర్యాంకులతో 10/10 విజయకేతనం ఎగురవే మండలం ఓబులాపూర్ డిస్నీ ల్యాండ్ ఈటెక్నో పాఠశాల విద్యార్థులను, యాజమాన్యాన్ని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా విద్యార్థులను బుధవారం అభినందించారు.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

వడదెబ్బతో ఉపాధి కూలి మృతి చెందిన సంఘటన మండలంలోని చింతలపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు చింతల పల్లికి చెందిన ఫకీర్ మహమ్మద్ సోమవారం ఉపాధిహామీ పనులకు వెళ్లి ఎండ తీవ్రతతో 11గంటలకే ఇంటికి వచ్చి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే అతనిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతిచెందాడు. అతని ఉపాధి కార్డు నెంబర్ 2525 103070050 ఉన్నది. మృతునికి భార్య సాబున, ముగ్గురు కుమార్తెలు ఇద్దరు కుమారులు కలరు. నిరుపేద కుటుంబానికి చెందిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని మృతుడి సతీమణి సాబున విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం | మే 2, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని మండలం కళ్లెం గ్రామానికి చెందిన సుమారు 100 మంది బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి నాయకులు, యువకులు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో బుధవారం చేరారు. వీరికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ శివరాత్రి మెల్లేశం, పాలకేంద్రం అధ్యక్షులు నకీర్తి శ్రీనివాస్, మంతోనిగూడెం ఉప సర్పంచ్ చిక్కుడు రమేష్, అడ్వకేట్ గ్యాదరి ఉపేందర్, మాజీ వార్డు మెంబర్ సిద్దులు, శంకరయ్య, స్వామి, సత్తయ్య, రూబెల్, కర్ణాకర్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ మినయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం ఎంపీటీసీ కృష్ణవేణి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాణిక్యపురం మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అప్రమత్తత అవసరం

- జిల్లా కలెక్టర్ రిజ్వానా బాషా



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎన్నికల నిర్వహణపై అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వానా బాషా సూచించారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని శివునిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ విధులు సిబ్బంది జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. పొలిటికల్ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాత్రమే మాక్ పోలింగ్ నిర్వహించాలని, ఎన్నికల విధులు నిర్వహించే క్రమంలో పైఅధికారుల సూచనలు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు.ఎన్నికల విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా తగు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ఇతరత్రా ఎన్నికల విధుల పట్ల తగు సలహాలు, సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో పీఓ, ఏపీఓలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాడవాడ రెపరెపలాడిన ఎర్రజెండా...

- జిల్లా వ్యాప్తంగా జెండాలు ఎగర వేసిన సీపీఎం, సీఐటీయూ, పలు కార్మిక సంఘాల నాయకులు

నవతెలంగాణ-జనగాం

మేడే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఊరూరా ఎర్ర జెండాలు రెపరెపలాడాయి. జిల్లాలోని 250కిపైగా సెంటర్లలో ఎర్ర జండాలను ఎగుర వేశారు.జనగామ పట్టణంలో 40 సెంటర్లకు పైగా జెండాల ఆవిష్కరించారు. 8 గంటల పని దినాల అమలు కోసం నేలకొరిగిన రక్తంతో తడిసినఎర్రజెండాను ఎగర వేశారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా సీపీఎం ట్రేడ్ యూనియన్ అయిన సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అమరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామని మేడే సందర్భంగా కార్మికులు ప్రతిన పూనారు. మేడే జెండా ఆవిష్కరణలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, రాష్ట్ర నాయకులు రఘుపతిరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తిరాజు,జిల్లా నాయకులు సుంచు విజయేందర్, బూడిద గోపిచందు నాయక్, ధర్మభిక్షం పాల్గొని మాట్లాడారు. కార్మిక ప్రజావ్యతిరేక విధానాలనుఅవలంభిస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వంపై అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. అందులో భాగంగా భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు.

జనగామ పట్టణవ్యాప్తంగా జిల్లా పార్టీ కార్యాలయం, నెహ్రూ పార్క్, ఏసి రెడ్డినగర్, 3డవ విడత ఐలమ్మ నగర్, తహసీల్దార్ కార్యాలయం, గిర్నిగడ్డ, బస్టాండ్ చౌరస్తా, అంబేద్కర్‌నగర్, ధర్మకంచ, లేబర్‌అడ్డా, మైనార్టీ కాలనీ, ఏసిరెడ్డి స్మారక కేంద్రం, గ్రేయిన్ మార్కెట్ తదితర కేంద్రాలలో పార్టీ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, యండి. అబ్బాస్, జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ దేశంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల ఉల్లంఘన చేస్తూ కార్పొరేట్‌లకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేస్తోందన్నారు. సమ్మె చేసే హక్కు, యూనియన్ పెట్టుకునే హక్కులు లేకుండా చేస్తుందన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాల్లోకి రావాలని పిలుపు నిచ్చారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 12 గంటల పనిదినం తీసుకురావడం అంటే శ్రామికుల శ్రమను దోపిడి చేయడమేనని పెట్టుబడుదారుల కొమ్ముగాయడమేనని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మతతత్వ, ఉన్మాద బిజెపినీ ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్యపాల్ యండి దస్తగిరి, బాల్నే వెంకట్ మల్లయ్య, సిఎచ్.ఉపేందర్, పి.కల్యాణి, జి.శివలింగం, బునాద్రి, కె.వెంకటేష్, రజిత, పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్డింగ్ కార్మికుల ఆధ్వర్యంలో...

మేడే స్ఫూర్తితో వెల్డింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిద్దమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు పిలుపు నిచ్చారు. బుధవారం మేడే సందర్భంగా పట్టణంలో వీర తెలంగాణ వెల్డింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బొట్ల శేఖర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చందునాయక్,సీఐటీయూ పట్టణ కార్యదర్శి సుంచు విజేందర్, శ్రీనివాసరెడ్డి, ఎండి రబ్బాని, ఎండి దావద్ అలీ, కామెడీశెట్టి సమ్మయ్య,ఎండి రసూల్, ఎండి అజీమ్, మార్కు వేణు, తిపారపు భాస్కర్, మంగా చంద్రం బొట్ల ఎల్లస్వామి, బొట్ల లక్ష్మణ్,బొట్ల మహేష్, లక్ష్మణ్, బోట్ల బిక్షపతి, ఎండి ఫతుర్, ఎండి తాజుద్దీన్,ఎండి యాకుబ్ పాషా, వెల్డింగ్ కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో...

జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలాధ్యక్షులు నామాల నరసింహ గౌడ్ అధ్యక్షతన అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జేరుపోతుల కుమార్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నల్ల మల్లయ్య, ఉస్మాన్, ఆత్మకూరి కిషన్, ఎండి.ఫయాజ్, చీర కుమార్, కొల్లూరి భాస్కర్, డ్రైవర్లు పాల్గొన్నారు.

తరిగొప్పుల : మండల వ్యాప్తంగా తరిగొప్పుల, పోతారం, నర్సాపూర్, అక్కరాజుపల్లి, అబ్దుల్‌నాగారం, సోలిపురం, అంకుషాపురం, బంజరుపల్లి, బొంతగట్టు నాగారం గ్రామాల్లో ఘనంగా మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి పాండ్యాల అంజయ్య మాట్లాడు తూ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన కార్మికులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతల బుచ్చయ్య, శ్రీనివాస్, సుంకు రాజు, ఎండబట్ల కుమారస్వామి, కిష్టయ్య, రమేష్, పొన్నం బిక్షపతి, గట్టయ్య, పాండ్యాల రాజు, గుంటి రాజు, వెంకటయ్య, నరేష్, హమాలి కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : మండలంలోని ఈరవెన్ను గ్రామంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జిల్లా నాయకులు ఏదునూరి మదార్, అంగన్వాడీ టీచర్స్ ముసుకు అరుణ, కొడిశాల స్వరూప, ఆశ వర్కర్స్ బస్సు పుష్ప, గుడిశాల భాగ్య, సిఏలు మాచర్ల అరుణ, అనుమల మమత, పులి ప్రభాకర్, పులి యాకయ్య, నేత కార్మికులు దుస శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్మికులు అనుముల కుమార్, గాదరి రాము, కొడిశాల రాములు, కొడిశాల యాకయ్య, గాదరి ఎల్లమ్మ, అమాలి కార్మిక సంఘం అధ్యక్షులు గాదరి ఇస్తారి,అనుముల మహేందర్, శిఖరం సుధాకర్, గోరంట్ల నాగయ్య అనుమల రమేష్, గాదరి అశోక్, భాస్కుల ఆకాష్, దామెర సోమయ్య పాల్గొన్నారు.

శ్రమజీవుల పార్టీ ఎర్రజెండా సీఐటీయూ, సీపీఎం

నిత్యం కష్టపడి పని చేసే శ్రమజీవులు అందరికీ ఎర్రజెండా అండ అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. పాలకుర్తి మండలంలో బొమ్మెరా, గూడూరు, ఈరవెన్ను, కోతులబాధ, రి, దడిదేపల్లి, మంచిప్పుల, వల్మీడీతో పాటు వివిధ గ్రామాలలో సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సోమసత్యం,ప్రజాసంఘాల జిల్లా నాయకులు ఎదునూరి మదర్, ముసుకు ఇంద్రారెడ్డి, తోటరాజు, మాసంపల్లి నాగయ్య, సీఐటీయూ నాయకులు ఏనుగతల వెంకన్న, అంబటి సోమయ్య, గాదపాక కుమార్, కుక్కల సోమన్న, పరంజ్యోతి, వెన్న రాజ్ కుమార్, ఎడ్ల బిక్షపతి, చిక్కుడు మల్లయ్య, భాస్కర్, భారత్ దేవేందర్, మోకాటి సోమన్న, ఏ.అంజయ్య, పి.సైదులు, ఎండి .మైబు, గోగుల సోమనర్సయ్య, పి.మహేష్, పి.ఐలయ్య, బిక్షం, జలగం అంజయ్య, బొక్క రవి, జలగం రవి, ముసుకు అరుణ, డి.పుష్ప, భాగ్య, కే.స్వరూప, అనుముల కుమార్, గాదే రాము, గీత, జి.రాములు, గాదరి ఇస్తరి, అనుముల మహేందర్, పెద్దాపురం, పెండ్లి భాస్కర్, సమ్మయ్య, డి.శ్రీను,పి.ప్రభాకర్, జి.మైసయ్య, ఏ.లక్ష్మి, జి.నర్సమ్మ కుంట లక్ష్మి, ఎండి.అజీమా తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : మండలంలోని తిమ్మాపురం, తమ్మడపల్లి జి, హిమ్మత్‌నగర్, తీగారం, సాగరం, తిమ్మంపేట, దాదాపు 30 సెంటర్లలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాట సుధాకర్, యాత సమ్మయ్య, నల్ల తీగల శ్రీనివాస్, ఎండి షబానా, వడ్లకొండ సుధాకర్, ఎండి శంషుద్దీన్, నక్క యాకయ్య, బంగారు చిరంజీవి, తాటికాయల రేణుక, సాకి నర్సింగం, రాపర్తి లక్ష్మి, అనంతలక్ష్మి, సిద్ధం సోమన్న, కుల రామచంద్రు, కుల్ల సురేందర్ పాల్గొన్నారు.

లింగాలగణపురం : మండల కేంద్రంతో పాటు గుమ్మడవెల్లి, సిరిపురం, కళ్లెం, వడిచర్ల, నెల్లుట్ల గ్రామాల్లో శాఖ కార్యదర్శిలు ఎర్రజెండాను ఎగరవేశారు. సీపీఎం మండల కార్యదర్శి దేవదానం మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించి తమ సమస్యలు పరిష్కరించుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో గుట్ట యాదగిరి బైరపాక భాష, మండల బాధ్యులు తూటి దేవదానం, షాపూరం గోపయ్య, చెన్నూరు ఉప్పలయ్య, బొడ్డు కరుణాకర్, నిమ్మల లక్ష్మయ్య, గండి అంజయ్య, బాబు, మబ్బు ఉప్పలయ్య, మబ్బు వెంకటేష్, సిరిగిరి కిష్టయ్య, ఎండి బేగం, భవననిర్మాణం సంఘం అనుబంధ సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : డివిజన్ కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఎర్రజెండా ఆవిష్కరించారు. మండలంలో ఇప్పగూడెం, శివునిపల్లి, కొత్తపల్లి, తాటికొండ, కోమటిగూడెం, రంగరాయగూడెం, సముద్రాల, అక్కపల్లి గూడెం, గ్రామాలలో సిపిఎం, సిఐటియు శ్రేణులు ఎర్రజెండాలు ఆవిష్కరించారు. చిల్పూర్ మండల కేంద్రంతో పాటుగా, లింగంపల్లి, క్రిష్టాజి గూడెం, ఫతేపూర్, ఇతర గ్రామాల్లో మేడే పురస్కరించుకుని ఎర్రజెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొడపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్, మహేందర్, నాయకులు అపరాధపు రాజు, సాదం పరమేష్, వంగపండ్ల సోమయ్య గుర్రం వెంకట నర్సు, రాంబాబు, రంజిత్, సురేష్, సాగర్, దైద సామేల్, బీమయ్య, ఎండీ నసీబ్, సాదం శ్రీనివాస్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.







సీపీఐ ఆధ్వర్యంలో....

కార్మిక దినోత్సవ సందర్భంగా బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన కార్మిక జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి తోట రమేష్, సహాయ కార్యదర్శి సముద్రాల రాజు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో బీజేపీ వంటి కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడగొట్టాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో జీడి అశీర్వాదం, నాగరాజు, వెంకటేష్, బూర యాదగిరి, పొన్న సాయిలు, పెండెల రాజు, రాజ్ కుమార్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

డెస్క్ : నర్మెట్ట మండల కేంద్రంతో పాటు మచ్చపహాడ్, వెల్దండ హన్మంతాపూర్, అమ్మపురం, మలకపేట గండిరామారం ఆగపేట కన్నబోయిన గూడెం, గ్రామాలలో అమాలి సంఘం నాయకులు తాపీ మేస్త్రీలు గ్రామపంచాయతీ కార్మికులు ఆయా గ్రామాల్లో ఎర్రజెండాను ఆవిష్కరించారు.అనంతరం నాయకులు అనంతరం, కార్మికులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఎర్రజెండా ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

కొడకండ్ల : మేడే వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో తాపీ మేస్త్రీలు, హమాలీ, చేనేత, ఉపాధి హామీ కూలీలు జెండా ఎగురవేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

దేవరుప్పులలో...

దేవరుప్పుల : మండలంలోని వివిధ గ్రామాల్లో సిపిఐ (ఎం) జెండాలతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్ ఆధ్వర్యంలో నీర్మాల గ్రామంలో రామరాజుపల్లి ఉప్పలయ్య, సింగరాజుపల్లి గ్రామంలో రాపాక రంగయ్య, జంజార గ్రామంలో గడ్డం యాదగిరి, చింత బాయి తండాలో మాలు, పెద్దమడూరులో ఐలాపురం సరసమ్మ చిన్నమాడుర్‌లో రామచందర్, ధర్మాపురంలోజాటోత్ మాలు, దేవరుప్పుల గ్రామ పంచాయతీ ఆవరణలో వెంకట్ రెడ్డి, మొన్నహడ్‌లో యాకన్న, తాపీ మేస్త్రీ మండల సంఘం ఆధ్వర్యంలో కాసర్ల యాదిరెడ్డి, ఐలయ్య నరసయ్య, ఉప్పలయ్య, అంజయ్య ఆశా వర్కర్లు, కార్మిక రంగ కార్మికులు పెద్ద త్తున పాల్గొన్నారు.

















ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-కొడకండ్ల

కాంగ్రెస్ అమలుపరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని రామవరం గ్రామానికి చెందిన 100 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క సారయ్య, మహేందర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పథకం పకడ్బందీగా అమలు చేయాలి : డీఆర్డీఏ పీడీ

నవతెలంగాణ-కొడకండ్ల

జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అమలవుతున్న ఉపాధి హామీ పథకం పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఏ పీడీ మొగిలఅప్ప అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజుకు 300 రూపాయలు గిట్టుబాటు అయ్యేలా సమయపాలన పాటిస్తూ కొలతల ప్రకారం ఉపాధి కూలీలకు పని కల్పించాలన్నారు. ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాల్లో నీడ, త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు జాబ్‌కార్డు పని కల్పించడంలో అధికారులు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీల వద్ద డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని, ఉపాధి కూలీలకు పోస్ట్ ఆఫీస్‌లో డబ్బులు పడిన సమయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాలలో డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని తన దృష్టికి వచ్చిందని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఉద్యోగం నుంచి తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీఓ ఇందిరా, ఎంపీడీవో నాగ శేషాద్రి సూరి, ఏపీవో నరిగె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

లింగాలఘనపురం : మండలంలోని జీడికల్ గ్రామనికి బింగి శ్రీనివాస్ తల్లి బింగి దమయంతి అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జీడికల్ గ్రామశాఖ అధ్యక్షులు కొండబోయిన రాజు, మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరాయ రాజు, జీడికల్ దేవస్థాన డైరెక్టర్ కొండబోయిన సంపత్, యూత్ అధ్యక్షులు యాగండ్ల మల్లేష్, నాయకులు ఉడుగుల వెంకన్న, మాజీ సర్పంచ్‌రాజు,లింగారెడ్డి, లక్ష్మారెడ్డి, ఏలేందేర్, పరుశ రాములు తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణతీరును హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, అదనపు ఎన్నికల అధికారులు, ఉన్నతాధికారులు తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ తీరును వివరించారు. ఓటర్ సమాచార స్లిప్‌లను బిఎల్‌ఓలతో ఇంటింటికి తిరిగి ప్రతి ఓటరుకు అందజేస్తున్నామన్నారు. పోలింగ్ అధికారులకు ఎన్నికల పోలింగ్‌పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ర్యాన్డమైజేషన్ ప్రక్రియను వివరించారు. చెక్‌పోస్ట్ లవద్ద నిఘా పెంచామని, ఫ్లైయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టి., వివిఎస్‌టి టీములు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, సి-విజిల్, 1950 కాల్ సెంటర్ ద్వారా కంట్రోల్ రూమ్‌కు వస్తున్న ఫిర్యాదులు నమోదు చేస్తూ పరిష్కరిస్తున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్వీకరణకు నియోజక వర్గ పరిధిలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హెూమ్ ఓటింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటుహక్కు నమోదు చేసుకున్న వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిబంధనల ప్రకారం చేపడుతున్న ఏర్పాట్లతో పాటు త్రాగునీటి ఏర్పా ట్లు, వైద్య శిబిరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కా న్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, ఆర్డీఓలు కొమర య్య, వెంకన్న, జడ్పి సిఈఓ. అనిల్ కుమార్, ఎంసిసి నోడల్ అధికారి నరేంద్ర, ఎంసిఎంసి నోడల్ అధికారి శ్రీనివాసరావు, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల శిక్షణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

సెయింట్ మేరీస్ హై స్కూల్, ఘనపూర్(స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించి, పోలింగ్ రోజు (మే13)న నిర్వహించే ఎన్నికల విధులు, మాక్ పోలింగ్ విధానంపై పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ నిపుణుల ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్వోలు, ఆర్డీఓ (జనగామ) డీ.కొమురయ్య, ఘనపూర్ (స్టేషన్) డీఎస్.వెంకన్న, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, తహసిల్దార్ (ఘనపూర్) డి.వెంకటేశ్వర్లు, తహసిల్దార్ (జనగామ) వెంకన్న, తహసిల్దార్ (జాఫర్‌ఘడ్) ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్లు (ఘనపూర్) విజయ్ కుమార్, రాజేష్ కుమార్, హరి ప్రసాద్, శిక్షణా నిపుణులు రాజేందర్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి : రామోజీ



నవతెలంగాణ-కొడకండ్ల

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు దాటిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, బీఆర్ఎస్ నాయకులు గాంధీ నాయక్, వెంకటేశ్వరరావు, ప్రేమ్ కుమార్, సతీష్, మేటి సోమరాములు తదితరులు పాల్గొన్నారు.

కావ్య గెలుపు కోసం కార్యకర్తలు పని చేయాలి



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల పని చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కొత్త పాత కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి కడియం కావ్యకు అత్యధిక మెజార్టీ నివ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, పట్టణ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకన్న, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో పశువుల సంరక్షణకు 12 సూత్రాలు

- పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎండాకాలంలో పశువుల సంరక్షణకు 12 సూత్రాలు పాటించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో తీవ్రమైన ఎండల వలన, వడగాల్పుల వలన పశువులు, గొర్రెలు, కోళ్ల వడదెబ్బకు గురై ఉత్పాదక శక్తి కోల్పోవడమే కాకుండా కొన్ని సందర్భాలలో మరణం కూడా సంభవించే అవకాశం ఉన్నదన్నారు. వేసవిలో వీస్తున్న ఎండి వడగాల్పుల నుండి తప్పించుకునేందుకు ఈ క్రింది సూచనలు పాటించాలన్నారు.

పశువులు, గొర్రెలు, మేకలు వీలైనంతవరకు ఉదయం, సాయంత్రం చల్లటి వేళల్లో మాత్రమే మేత కొరకు బయటికి తీసుకుని వెళ్లాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు కొట్టాలలోనే ఉంచాలని, కొట్టాలు, షెడ్డు చుట్టుప్రక్కల నీడనిచ్చే చెట్లను విరివిగా పెంచాలని, పశుగ్రాస వసతి ఉన్నవారు షెడ్డులోపలే మేపడం మంచిదన్నారు. పగటి సమయాల్లో కొట్టాలకు, షెడ్‌లకు గోనె సంచులు కట్టి తరచుగా తడుపుతూ చల్లగా ఉండే విధంగా చూసుకోవాలని, వేసవిలో తగినంత పరిశుభ్రమైన చల్లని నీరు అందుబాటులో ఎల్లవేళలా ఉంచాలని, ప్రతి పశువుకు రోజు ఒక్కంటికి 60 నుండి 70 లీటర్ల తాగునీరు అవసరం ఉంటుందని, వీలైనంత ఎక్కువగా చల్లని నీరు అందుబాటులో ఉంచాలన్నారు. దానా పెట్టినప్పుడు తడిపి ఇవ్వడం అవసరం అని తెలిపారు. వాణిజ్యపరంగా పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం చేపట్టేవారు షెడ్లలో ఫ్యాన్లు, స్ప్రింక్లర్స్, ఫాగర్స్ ఏర్పాటు చేసుకొని ఉష్ణోగ్రతలను తగ్గించుకోవాలన్నారు.

దానాతో పాటు లవణ మిశ్రమం, పుష్కలంగా స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వడం వలన పశువులు బలహీన పడకుండా త్వరగా డీహైడ్రేషన్‌కు గురికాకుండా, వడదెబ్బ తాకకుండా కాపాడుకోవచ్చునన్నారు. వేసవి తాపానికి వడదెబ్బకు గురైన పశువుల శరీర ఉష్ణోగ్రత పెరిగి భారంగా శ్వాస తీస్తూ బాధ పడుతుంటాయని, అలాంటి పశువులను తలను, శరీర భాగాలను నీటితో తడుపుతూ సమీప పశువైద్యాధికారిచే చికిత్స చేయించాలన్నారు.

ఇలా చేసినచో పశువుల ఉత్పాదక శక్తి తగ్గకుండా చూసుకోవచ్చు, మరణాలను కూడా పూర్తిగా నివారించవచ్చునన్నారు. చుట్టు ప్రక్కల తిరగాడే కుక్కలకు, పక్షులకు, పిచ్చుకలకు నీరు అందే విధంగా సమీపంలో అనువైన ప్రాంతంలో నీటితొట్టెలు ఏర్పాటు చేసి పశుపక్షాదుల పట్ల ఉదారతను, దాతృత్వంను చాటుకోవాలని ప్రజలను కోరారు.




కుందారంలో పోలీస్ కవాత్

నవతెలంగాణ-లింగాలగణపురం

ప్రజలు ఏలాంటి ప్రలోభాలకు లోబడకుండా నిర్భయంగా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రూరల్ సీఐ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని కుందారం గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఓటర్లు ఓటు హక్కును తప్పనిసరిగా వేయాలని సూచించారు. మద్యము డబ్బుకు ఇతరత్ర వాటికి ప్రలోభాలకు గురికా వద్దన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని 100 డయల్‌కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, పోలీసు మిలిటరీ బలగాలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రత అధికంగా ఉంది - ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

• డోర్నకల్ ఎమ్మెల్యే, విప్ డాక్టర్ రాంచంద్రునాయక్



నవతెలంగాణ-మరిపెడ

ఉదయం 9 గంటల నుంచే భానుడు తన ఉగ్ర రూపాన్ని చూపుతున్నాడని కూలీ పనులకు వెళ్ళే వారు త్వరగా పని ముగించుకుని ఇంటికి చేరుకోవాలని ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ అన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పెరగుతున్న ఉష్ణోగ్రతతో వృద్ధులు, చిన్న పిల్లలపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. నిమ్మరసం తాగుతూ తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇండ్లలో ఉండాలన్నారు. అవసరమైతేనే బయటకు రావాలని లేక పోతే రావద్దని ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ ప్రజలకు సూచించారు. ప్రజలు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ గెలుపు.. దేశ భవిష్యత్‌కు మలుపు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఇనుగుర్తి

పేద కుటుంబాల్లో వెలుగు రావాలంటే కాంగ్రెస్‌కే సాధ్యమని డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని లాలూ తండా గ్రామ పంచాయతీలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ అమలు చేసే గ్యారెంటీ పథకాలను వివరించారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్షాలు మాత్రం రాజకీయంగా లబ్ది పొందడాని తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కురెల్లి సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, ఎంపీటీసీ తమ్మడపల్లి రజిని కుమార్, చిన్నాల కట్టయ్యా బైరు అశోక్ గౌడ్, గుజ్జునూరి బాబురావు, కొట్ట మహేందర్, మహిళ అధ్యక్షురాలు గొర్రె కవిత, పాల్గొన్నారు.

ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ.దిలీబన్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. ఎన్నికలకోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు నమోదైన కేసుల వివరాలు, స్వాధీనం చేసుకున్న మద్యం, నాటు సారా, వాటి విలువలను, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసే వరకు ఎక్సైజ్ నేరాలను నియంత్రించాలని, మద్యం యొక్క నిల్వలను రోజువారీగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మండలంలో జరిగిన దాడుల్లో సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వరంగల్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.నాగేందర్‌రావు మీడియాకు వివరాలు వెల్లడించారు. బుధవారం జరిగిన దాడుల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు వారి నుండి 40 లీటర్ల నాటసార ధ్వంసం చేసినట్లు తెలిపారు. మార్చి 16 నుండి మే 1 వరకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 83 కేసులు నమోదు చేసి 83 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 858 లీటర్ల నాటు సారా, 1550 కేజీల నల్ల బెల్లం, 233 లీటర్ల మద్యం స్వాధీన పరుచుకొని, 52 వేల 350 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 15 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఏఈఎస్ ఆర్.ప్రవీణ్, సిఐ సిహెచ్.నాగేశ్వరరావు, ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



నాటు సారా తయారీ కేంద్రాలపై అధికారుల దాడులు...

తొర్రూర్ రూరల్ : నాటు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసు అధికారులు బుధవారం దాడిచేసి బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ.దిలీబన్ తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో మండల పరిధిలోని అమర్ సింగ్ తండా, భీముడు తండ, అరిపిరాల గ్రామాలలోని తండాలలో జరిపిన దాడులలో నాటుసార తయారు చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి 40 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకుని నాటు సారాయికి తయారీకి ఉపయోగించే 68 లీటర్ల లీటర్ల బెల్లం పంచదార పానకాన్ని ధ్వంసం చేశారు. అలాగే తొర్రూర్ స్టేషన్లో జరిగిన కేసుల నమోదు రోజువారి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ సద్వినియోగం చేసుకోవాలి

• ఎంపీడీవో ఎస్కే సిలార్ సాహెబ్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహిళలు ఉపాధి హామీ కూలీలు ఉన్నతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎస్కే సిలార్ సాహెబ్ అన్నారు. బుధవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మహబూబాబాద్ ఎస్‌బీఐ వరంగల్ వారి సహకారంతో ఉన్నతి ప్రాజెక్టులో భాగంగా ఉపాధి హామీ పథకంలో 2018-19 నుండి 2023-24 వరకు 100 రోజులు పూర్తిచేసిన మహిళలకు మగ్గం వర్క్స్, జూట్ బ్యాగుల తయారీపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని పూర్తి చేసిన మహిళలకు 18-45 సంవత్సరాలు ఉన్న మహిళలకు 13 రోజులు శిక్షణ కల్పించి రోజువారి వేతనం 300 మొత్తం 3900 రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, శిక్షణలో ఉచిత భోజనం, వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని, మహిళలు కనీసం చదవడం రాయడం రావాలని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ యూనిఫామ్ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణను ఉపాధి హామీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతి ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మీప్రసన్న, ఏపీవో మధు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-గార్ల

ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా జన్మదిన వేడుకలను మండల పరిధిలోని చిన్న కిష్టాపురం గ్రామంలో టిఆర్ఎస్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి గంగావత్ అశోక్ నాయక్ అధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టి హరిప్రియాకు శుభాకాంక్షలు తెలిపారు.

గోడకు కన్నం వేసి.. వైన్స్ షాప్‌లో చోరీ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గుండె గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర వైన్స్ షాప్‌లో గుర్తు తెలియని వ్యక్తులు గోడకు కన్నంవేసి చోరీకి పాల్పడ్డ సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న గూడూరు సిఐ బాబురావు ఎస్ఐ నగేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వైన్ షాప్‌లోని పడమర దిక్కుల గోడకి రంధ్రం చేసి వైన్ షాప్‌లోని 16,120 రూపాయల నగదుతో పాటు43,800 రూపాయలు విలువ గల మద్యం సీసాలు చోరీకి గురైనట్లు గుర్తించారు.షాప్ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బేస్ బాల్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

విద్యార్థులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా యువజన క్రీడల శాఖ బాస్కెట్ బాల్ కోచ్ వెలిశాల కుమారస్వామి అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్) నిర్వహణలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్లో బేస్‌బాల్ వేసవి శిక్షణ శిబి రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ కల్లూరి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా క్రీడా శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం బేస్బాల్ క్రీడను ఆడి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. బేస్బాల్ క్రీడకు సంపూర్ణ సహకారం అందిస్తామని సాట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఉప్పాల సంజీవ రావు అన్నారు. బేస్‌బాల్, సాఫ్ట్ బాల్ రెండు క్రీడలల్లో ఎంతోమంది విద్యా ర్థులు జాతీయ స్థాయిలో మెడల్ సాధించిన సంఘటనలు ఉన్నాయని, ఈ శిక్షణా శిబిరం ద్వారా క్రీడాకారులు బేస్‌బాల్‌లో నైపుణ్యం పెంపొందించు కొని జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి లలిత, పాఠశాల కంప్యూటర్ ఆపరేటర్ రూపులాల్, శిక్షణ కోచ్ బాలోజీ, పలువురు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా మేడే వేడుకలు









నవతెలంగాణ-మహబూబాబాద్

మండలంలోని బేతులు మాదాపురం, ఆమనగల్, జంగిల్ గుండ, మల్యాల గ్రామాలలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, మండల పార్టీ కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చేపూరి గణేష్, నాగేల్లి సురేష్, ఎస్ కే యూసుఫ్, ఖాదర్ బాబా, డి.మహేష్, సమ్మయ్య, బ్రహ్మం, లింగన్న, సుధాకర్, ఆలీ, జోగియా నాయక్, సుదనబోయిన వెంకన్న, లచ్చిరాం నాయక్, మధు, శ్రీను, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీని ఓడించాలి దేశాన్ని కాపాడాలి :
సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించి దేశాన్ని కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బాణోత్ సీతారాం, సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు ఈ దేశ నిర్మాతలని వారి హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు పతనం కాక తప్పదని హెచ్చరించారు. దేశంలో బిజెపి మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, చట్టాలని హక్కులని మార్చి వేస్తుందని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించడం కోసం సిపిఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుందని అందులో భాగంగా ఈ నెల ఐదున జరిగే ఎన్నికల సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో 60 సెంటర్లలో అరుణ పతాకాలను ఎగరవేశారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గాడిపల్లి ప్రమీల, సమ్మెట రాజమౌళి, పట్టణ కమిటీ సభ్యులు చీపిరి యాకయ్య, అల్లి శ్రీనివాస్ రెడ్డి, బానోత్ ఎంకన్న, యమగాని వెంకన్న, మచ్చ పాల్గొన్నారు.

**మే డే స్ఫూర్తితో మోడీని గద్దె దించుతాం :
సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా బుధవారం సిపిఐ, ఏఐటియూసి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రజెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో సభకు రేషపల్లీ నవీన్ అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ సారథి మాట్లాడుతూ దేశంలో కార్మిక పోరాటాలు వల్లనే కార్మికుల హక్కులు సాధించబడుతున్నాయన్నారు. తెలంగాణలో కార్మికులను మోసం చేసిన కేసీఆర్‌కు ఈ రాష్ట్రంలో కార్మికులంతా ఏకమై ఏ విధంగా బుద్ధి చెప్పారో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మోడీకి అదే విధంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్ సారథి రెడ్డి, పెరుగు కుమార్, దేశపల్లి నవీన్ కట్లోజు పాండు రంగ చారి, చింతకుంట వెంకన్న, మామిళ్ల రామలక్ష్మి, తండ సందీప్, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, భానోతు లింగ్య నాయక్, వంకాయలపాటి చిరంజీవి, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, మంద శంకర్, వంకాయలపాటి జకరయ్య, చెక్కల సుమయ్య, రాము, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి : ఎస్కే బాబన్న, ఎండి జబ్బర్

మహబూబాబాద్ మండలం కంబాలపల్లిలో మేడేని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ సబ్ డివిజన్ కార్యదర్శి ఎస్కే బాబన్న, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్ మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులకు ద్రోహం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కురుశ శ్రీరాములు, కొప్పుల ప్రసాద్, కట్ల నాగరాజు, యుగంధర్, మాదారపు నాగరాజు, ఉప్పలయ్య, హుసేను, జంగిలి సోనర్సన్న, వెంకన్న, షేర్ సత్యం, లింగంపల్లి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

గార్ల : నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక చట్టాలకు తూట్లు పోడుస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మేడే పోరాట స్ఫూర్తితో తిప్పి కొట్టాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను మండలంలో సిఐటియు, సిపిఎం అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మంగపతిరావు భవనంలో పార్టీ జెండాను అలవాల సత్యవతి, సుందరయ్య స్తూపం వద్ద కె.ఈశ్వర్‌లింగం, నెహ్రూ సెంటర్‌లో టి.రమా, మర్రిగూడెం ఆటోసెంటర్‌లో యం.నాగమణి, బిల్డింగ్ అడ్డవద్ద ఎస్‌కె.మౌలానా, రిక్షా కార్మిక యూనియన్ సెంటర్‌లో బి.హరి నాయక్‌లు జెండాలను అరుణా పతాకాలను ఆవిష్కరించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో నుండి బయలు దేరిన కార్మిక ప్రదర్శన నెహ్రూ సెంటర్ మీదుగా డోర్నకల్ రోడ్, నుండి, బాలికల ఉన్నత పాఠశాల, పినిరెడ్డిగూడెం ఆటో సెంటర్, మెయిన్ రోడ్డు, బయ్యారం రోడ్డు మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, బి.ఉపేందర్ రెడ్డి,సిహెచ్ ఎల్లయ్య, ఎ.వీరాస్వామి, ఎ.రామకృష్ణ, ఎస్.కె బాజి, బి.లోకేశ్వరావు, జె.సత్యం, సిహెచ్.బాబు, వి.మోహన్, జడ శ్రీను, బి.అప్పిరెడ్డి, కె.యాదగిరి, వి.కోండయ్య జి.అశోక్, కె.ఎల్లయ్య, నాగేశ్వరరావు, మల్లయ్య దాస్, దస్తాగిరి, కోటయ్య, సర్వర్, కె.మహేశ్వరావు, పి.రమాదేవి, రమా తదితరులు పాల్గొన్నారు.

న్యూ డెమోక్రసీ అధ్వర్యంలో...

మండలంలోని మద్దివంచ,గోపాలపురం, పినిరెడ్డిగూడెం, సత్యనారాయణపురం, పెద్దకిష్టాపురం తదితర గ్రామాలలో బుధవారం జెండాలను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్టీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ మాట్లాడారు. మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి సక్రు, మాజీ సర్పంచ్ కుసిని బాబురావు, రవి, గణేష్ ,శంకర్ మల్లేష్, భద్రయ్య, వీరభద్రం, మాన్య, వనోహర్, మైబెల్లి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : కార్మిక చట్టాలను రద్దు చేయాలని తీసుకొస్తున్న విధానాలను తిప్పి కొట్టాలంటే ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య పిలుపునిచ్చారు. బుధవారం మేడే ఉత్సవాల సందర్భంగా సిపిఎం ఎర్రజెండాలను గుండెపూడి, అబ్బాయిపాలెం, ఎల్లంపేట, తాళ్లఉక్కలు రాంపురం,మరిపెడ మండల కేంద్రం, మున్సిపాలిటీ కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక పక్షపాతి మరిపెడ మాజీ సర్పంచ్ పాను గోత్ రాంలాల్, సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న మండల నాయకులు బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, కందాల రమేష్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, గుండగాని మధుసూదన్, ఎస్కే షరీఫ్, బోడ పాట్ల రాజశేఖర్, పుల్లూరు దేవయ్య బాణాల ఎల్లయ్య, దొంతు సోమన్న, గూడెల్లి గణేష్ వాడపల్లి వెంకన్న, జినక ఎర్ర ఎంకన్న, కొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

సిఐటీయూ అధ్వర్యంలో...

మరిపెడ మండలంలోని 36 గ్రామాలలో, మరిపెడ మున్సిపాలిటీ పట్టణంలోని 12 సెంటర్లలో సిఐటియు దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాలను ఘనంగా ఎగరవేశారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని సిపిఎం సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సూర్య పెట్రోల్ బంక్ నుండి కార్గిల్ సెంటర్ బస్టాండ్ సెంటర్ మీదుగా రాజీవ్ గాంధీ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కార్మిక జెడాలను ఎగరవేశారు.బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ జెండాను కొండ ఉప్పలయ్య ఆవిష్కరించారు. రామ్‌లాల్ సందులో కార్మిక పక్షపాతి మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోతు రామ్‌లాల్, మహబాద్ క్రాస్ రోడ్ వద్ద మల్సూర్ కార్మిక జెండాను ఎగరవేశారు. గోవిందరెడ్డి సెంటర్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ వీరస్వామి,శాంతి థియేటర్ సెంటర్‌లో మార్బుల్ సంఘ అధ్యక్షులు పటాన్ పాషా,బస్టాండ్ సెంటర్ ఆటో కార్మిక యూనియన్‌కు నాగేశ్వరరావు, మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కేలోత్ శ్రీనివాస్ నాయక్, ట్రాలీ ఆటో యూనియన్ వెంకన్న నాయక్, ఎస్సీ హాస్టల్ సెంటర్‌లో సిటీ హమాలీల యూనియన్ అధ్యక్షులు, గ్యామా తండ దగ్గర రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు సంజీవ, తాపీ మేస్త్రీల సంఘం కార్యాలయం వద్ద ధారావత్ వెంకన్న, అబ్బాయిపాలెం అంబేద్కర్ సెంటర్ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జినక సైదులు, తాళ్లఊకల్‌లో మట్టె మురళి, గుండెపుడిలో ఇమామ్, ఎల్లంపేటలో కొయ్యడ రామయ్య, రాంపురంలో చింత వెంకన్న, చిల్లంచర్లలో యాదగిరి, దారావత్ తండాలో కొండయ్య మేస్త్రీలు సిఐటియు జెండాలు ఎగరవేయగా, ఇంకా మరికొన్ని గ్రామపంచాయతీలలో బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ సంఘాల అధ్యక్షులు ఆయా గ్రామాలలో సిఐటియు కార్మిక జండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బెస్త సంపూర్ణ, నాయకురాలు విజయలక్ష్మి, భవన నిర్మాణ కార్మికులు అలవాల ఉపేందర్, ఎడెల్లి రవి, బొడ్డు వెంకన్న, యాకూబ్, జినక జామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ పార్టీ అధ్వర్యంలో...

మరిపెడ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించటం జరిగింది. కార్మిక శ్రామిక రైతు లేబర్ యూనియన్లు ఏఐసిటియు నాయకులు వాడవాడనా మేడే వేడుకలను నిర్వహించారు. కార్మికుల హక్కుల కోసం పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా ప్రపంచవ్యాప్తంగా మేడే వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, ఏఐసిటియు మరిపెడ మండల కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్, నారాయణ, మల్లెపాక అంజి, బద్రు వీరన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

కార్మికులు హక్కులు సాధించుకోవాలి : రామ్‌లాల్

కార్మిక సోదరులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని కార్మిక పక్షపాతి మరిపెడ మాజీ మేజర్ సర్పంచ్ పానుగోత్ రామ్ లాల్ అన్నారు. బుధవారం మేడే ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, బాణాల రాజన్న,బిల్డింగ్ అదర్స్ కన్స్ట్రక్షన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరస్వామి, నందిపాటి వెంకన్న, కామిండ్ల వెంకన్న, జినక సైదులు, జామ్మూర్తి, ఎడెల్లి రవి, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : ఎర్రజెండాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, మాజీ మండల కార్యదర్శి పెరుమాండ్ల బాబు గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి వారిపల్లి వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో మేడే పురస్కరించుకొని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, సిఐటియు మండల కార్యదర్శి సీనియర్ అంగన్వాడి టీచర్ తోట్ల వెంకటలక్ష్మి బాబు గౌడులతో కలిసి జండా అవిష్కరించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి వరిపల్లి వెంకన్న జెండాను ఆవిష్కరించారు. ఐఎఫ్టియు ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు అనిల్ వీరన్న జెండాను ఆవిష్కరించారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆలకుంట్ల సాయిలు, జాటోతు బిక్షపతి జెండా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర క్యాబ్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సుధగాని ఉపేందర్, కుండబోయిన అశోక్, ప్రవీణ్, ప్రభాకర్, నవీన్, నాగరాజు, మహేష్, ప్రవీణ్ జెండాను ఆవిష్కరించారు. బైక్ మెకానిక్ ఆధ్వర్యంలో సంపత్ వెంకటేష్ తో కలిసి సంఘం సభ్యులు జెండాను ఎగరవేశారు.

టిఆర్ సిపిటియు అధ్వర్యంలో...

మండల కేంద్రంలో టిఆర్‌సిపిటియు ఆధ్వర్యంలో మేడేను పురస్కరించుకొని ఆ సంఘం మండల అధ్యక్షుడు సుధాగాని ఉపేందర్, కార్యదర్శి నేరెళ్ల ప్రవీణ్, కోశాధికారి గుండబోయిన అశోక్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న ప్రభాకర్, నాగరాజు, మహేష్, పెన్నం క్రాంతి ప్రసాద్‌తో పాటు కొంత మంది పాల్గొన్నారు.

తొర్రూరు : బిజెపిని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ కార్మికులకు పిలుపు నిచ్చారు. బుధవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా తొర్రూరు మండల కేంద్రం, తొర్రూర్ మున్సిపాలిటీ నుండి, కూరగాయల మార్కెట్ మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి, పట్టణంలో, గ్రామాలలో సిపిఎం, సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్‌లు మాట్లాడుతూ ఐక్య సంఘటన కార్మిక, కర్షక, రైతాంగ సమరశీల పోరాటాలు రానున్న రోజుల్లో నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్, ప్రైవేట్ హాస్పిటల్స్, మెడికల్ ల్యాబ్స్, వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేడే కార్యక్రమాలను విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తొర్రూర్ మండల కన్వీనర్ జమ్మల శ్రీను, కొమ్మనబోయిన యాకయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ముదేవేందర్, సోమిరెడ్డి, సాంబయ్య, స్వామి, గజ్జి రామ్మూర్తి, దోనక దర్గయ్య, వెంకట్ రెడ్డి, సారయ్య, పెయింటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి సైదులు, ప్రవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనీల్, నజీర్, ఆర్‌ఎంపి మండల అధ్యక్షులు హనుమంతు, విశ్వనాథం, సిపిఎం, సిఐటియు అసంఘటిత కార్మిక సంఘాల నాయకులు జితేందర్ రెడ్డి, రాము, వెంకట్ రెడ్డి, నిమ్మల సోమయ్య పొడగంటి శేఖర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో...

మేడే స్ఫూర్తిగా ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ పిలుపు నిచ్చారు. మేడే సందర్భంగా బుధవారం టీఎస్ యుటిఎఫ్ తొర్రూరు డివిజన్ వద్ద కే.బిక్షపతి అధ్యక్షతన జరిగిన మే దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు జిల్లా కోశాధికారి నాగమల్లయ్య జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, తొర్రూరు, పెద్దవంగార, దంతలపల్లి, నెల్లికుదుర్, నర్సింహులపేట బాధ్యులు యాకూబ్, శేఖర్, చైతన్య, రంజిత్, నరసింహస్వామి, లక్ష్మయ్య, రాయలు, అజయ్, రమేష్, చిరంజీవి, లింగరాజు, వరకుమర్, కొమ్మనబోయిన వెంకన్న పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

తొర్రూర్ డివిజన్ కేంద్రం లోని ఏఐటీయూసీ హమాలీ యూనియన్ మే డే సందర్భంగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు సిపిఐ అరుణ పతాకాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, మండల నాయకులు కోటగిరి యకాంతం, సివిల్ సప్లై సైదులు, ప్రభాకర్, ట్రాన్స్పోర్ట్ అమాలి యూనియన్ బాధ్యులు వీరన్న, వెంకన్న బండల హమాలి నాయకులు మల్లయ్య, ఎల్లయ్య ఐరన్ అండ్ సిమెంట్ హమాలి నాయకులు చంద్రయ్య, యాకయ్య పెయింటర్స్ యూనియన్ వెంకన్న పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**పని గంటల పెంపు కార్మికుల శ్రమదోపిడి కోసమే
ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి**


దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 8గంటల పని కాలాన్ని 12 గంటల వరకు పెంచడం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి చేసే కుట్రలో భాగమైనదని ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం138 మే డే సందర్భంగా తొర్రూరులోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఐఎఫ్టియు జెండాను ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా కోశాధికారి కే సంపత్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు చింతా నవీన్,ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి షరీఫ్,జిల్లా నాయకులు శ్రీరాం పుల్లయ్య వేల్పుగొండ మహేందర్, ప్రసాద్, అరవపల్లి వెంకన్న, మంగళపల్లి నరసింహ,బల్ల దేవేందర్, రవి, భరణి, శివ, వెంకన్న, యాకయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : కార్మికుల జీవితాలను చిందరం చేసిన బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ కార్మికులకు పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా గ్రామాలలో సిపిఎం, సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. కంటయపాలెం అమ్మాపురం, గుర్తూరు, పోలేపల్లి గోపలగిరి, చర్లపాలెం, ఖానాపురం కపూర్య తండా తదితర గ్రామాలు, వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మికులు హమాలీలు అసంఘటిత కార్మికులు మేడే కార్యక్రమాలను విజయవంతం చేశారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ మండల కార్యదర్శి వారి పల్లి వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఐఎఫ్టీయూ నాయకులు ఆలకుంట్ల సాయిలు తొర్రూరు డివిజన్ కార్యదర్శి జాటోతు బిక్షపతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నెల్లికుదురు మండలం రామన్న గూడెం రైతు సొసైటీ మార్కెట్ సెంటర్లో హమాలీలు కార్మికులతో ఐఎఫ్టియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం తొర్రూర్ డివిజన్ కార్యదర్శి జాటోత్ బిక్షపతి, హమాలి నాయకులు గాండ్ల సుధాకర్, ఆకుతోట రాజు, దేవమ్మ, నడిగడ్డ పద్మ, సురేష్, బిపిన్ కుమార్, రమేష్, కుమార్, రఘు, బాదల్, ముఖ్ మంతియా, సుందర్, రాములు, గారి అనిల్, చిరా సత్యనారాయణ, బైసా స్వామి తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : మండల కేంద్రంతో పాటు పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల, ఆయా గ్రామాల్లో కార్మిక దినోత్సవాన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జండాలను ఆవిష్కరించి, కార్మిక లోకం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. స్వీట్లు పంచుకొని సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన్, సిఐటియు మండల అధ్యక్షులు కారపాటి వెంకన్న, వీరభద్రం, పులుగుజ్జ కృష్ణ, చిత్ర రెడ్డి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నగూడూరు : మండల కేంద్రంలోని దాశరధి సెంటర్ ఆవరణంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షులు రహీం పాషా జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంపటి శ్రీను, ఉపాధ్యక్షులు ఏకాంబరం, ప్రశాంత్, శ్రీనివాస్, పసునాది శ్రీను, జనక వీరప్పయ్య, రాంబాబు, అభి తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండల కేంద్రంలోని వివిధ సెంటర్లో మేడే వేడుకల సందర్భంగా మేడే జెండాలను ఎ గురవేశారు. కార్మికులు వారికి విప్లవ జోహార్లు అర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద సిపిఎం పార్టీ మండల నాయకురాలు వేల్పుగొండ సావిత్ర, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ముల్క మురళి, అంబేద్కర్ సెంటర్లో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజపొడుగు శ్రీను, మార్కెట్ సెంటర్‌లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మొడెం వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, సబ్‌స్టేషన్ తండాలో సిపిఎం పార్టీ జెండాను, రైతు సంఘం జెండాను రైతు సంఘం నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి, సబ్ స్టేషన్ తండాలో సిపిఎం పార్టీ జెండాను గుగులోతు కేశ్య నాయక్, తాళ్లపూస పెల్లి గ్రామంలో అంబేద్కర్ నగర్లో సిపిఎం పార్టీ జెండాను ఎగురవేశారు. వ్యవసాయ కార్మిక సంఘం, జెండాను మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న ఆవిష్కరించారు. కలువల గ్రామంలో సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటికన్నె గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కదిరి రాజు, వివిధ గ్రామాలలో భవన నిర్మాణ కార్మిక సంఘంఆధ్వర్యంలో కాట్రపల్లి,ఉప్పరపల్లి, ధనసరి, కల్వల, కేసముద్రం విలేజ్, కోరుకొండపల్లి, గ్రామాలలో సిఐటియు జెండాలను నాయకులు ఎగురవేసినారు. ఇనుగుర్తిలో సిపిఎం, సిఐటియు జెండాలను ఎగరవేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీజిల్లా నాయకులు మార్తినేని పాపారావు భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాడబోయిన, శ్రీశైలం, మరియు ముల్క వెంకన్న సోమారపు ఎల్లయ్య తెలంగాణ అంగనవాడి టీచర్స్,అండ్ హెల్పర్స్ యూనియన్ కార్మికులు ఎండి సలీమా, ఎం రజిని, లలిత, నాగేంద్ర, హమాలీ కార్మికులు గద్దల జేమిస్, రాపాక కనకయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ జాటోత్ మంగలాల్ కొమ్ము భాస్కర్, ఏసు సంజీవ, సౌందర్య, శ్రావణ్, వల్లందాస్ అనిల్, అశోక్, సందీప్, జాన్సన్, ప్రమోద్, శివ, అలివేల లింగమ్మ జయంత, సూరమ్మ, జ్యోతి, నాగన్న,ఉప్పలయ్య, పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

మేడ్ వేస్ట్ గ్రానైట్‌లో...

మండలం అర్పనపల్లి గ్రామంలోని మిడ్ వెస్ట్ గ్రానైట్స్ కార్మికులు ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడేను ఘనంగా జరుపుకున్నారు. కార్మికుల యూనియన్ అధ్యక్షుడు సింగని రవి జెండావిష్కరణ చేసి, అమరులైన కార్మికులకు శ్రద్ధాంజలిఘటించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్, యూనియన్ మాజీ అధ్యక్షులు మోడెం రాజు, కార్మిక నాయకులు మహ్మద్ మదార్, బొమ్మగాని వెంకన్న, లేబర్స్, కట్టర్స్ పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని బస్టాండ్ సెంటర్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు, బుడగ జంగాల కాలనీ వరకు భారీ ర్యాలీతో జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణలో సిపిఎం పార్టీ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు మండా రాజన్న పుచ్చలపల్లి సుందరయ్య స్తూపంపై, వేజెల్ల్ సైదులు భవన్ పార్టీ ఆఫీసు నందు నంబూరి మధు, అమరవీరుల స్మారక స్తూపం పై మెరుగు వెంకన్న, ఏలూరు స్థూపంపై వల్లాల వెంకన్న, బుడగ జంగాల కాలనీ నిడికొండ భిక్షం, కొత్తపేట నందు బల్లెం ఆనందరావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నుండి ఆర్. మల్లికాంబ, వెన్ను మోహన్, డి.పెంటయ్య, ఎస్. చంటి, మారయ్య, అంగిరేకుల నాగేశ్వరావు, బి. మోహన్, రాజేష్, ఎస్కే. యాకబ్, లతీఫ్, షీలార్ వెంకన్న, విశ్వనాథం, బొబ్బిలి వెంకటేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం మే 02, 2024 www.navatelangana.com

పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను ఆదరించాలి

- మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు



నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో ఆదరించాలని మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి కోరారు. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మండలంలోని మల్లారం గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తుకొస్తాయని, ఎన్నికల తర్వాత వాటి అమలును దాటవేస్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ఆయూబ్ ఖాన్, పీఏసీఎస్ చైర్మెన్ రామారావు, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, తాజుద్దీన్, యాదగిరి రావు,లింగన్నపేట శ్రీనాథ్, రాజేశం, కోట లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను ఆదరించాలి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ సుధీర్ కుమార్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన హామీలు విస్మరించి అబద్ధాల పునాదుల మీద పరిపాలన చేస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. అనంతరం సీతారాంపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, మంద లింగయ్యను పరామర్శించారు. అనంతరం కొండాపూర్ ఎంపీటీసీ అశోక్‌రెడ్డి సోదరుడు మంద జైపాల్‌రెడ్డి మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. మండల నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి : మంత్రి సీతక్క

నవతెలంగాణ - ములుగు

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో సీఐటీయూ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా మే డే జెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ములుగు గ్రామపంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలో ములుగు గ్రామపంచాయతీ ఎదుట జరిగిన మేడే వేడుకల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డితో కలిసి ఆమె హాజరై మాట్లాడారు. కార్మిక హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ప్రభుత్వం రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు ధార దత్తం చేస్తూ పేదలపై అధిక ధరలు మోపుతున్నదని ఆరోపించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... 8గంటల పని దినం కోసం కార్మికులు సమ్మె చేసి రక్త తర్పణ చేసి సాధించుకుంటే నేడు కేంద్ర ప్రభుత్వం ఉన్న జీవో రద్దుచేసి 12 గంటల పని కొనసాగిస్తున్నదని అన్నారు. 44 కార్మిక చట్టాలను 4కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సీపీఐ(ఎం), సింగ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, డివైఎఫ్ఐ నాయకులు రవి, సద్దాం, చంటి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రత్నం నీల, గ్రామపంచాయతీ ములుగు జిల్లా నాయకులు జయకర, సుధాకర్, సదయ్య, అశోక్, హమాలీ సంఘం నాయకులు దొమ్మటి లక్ష్మయ్య, రాజయ్య ,ఐలయ్య చక్రపాణి , కొమురయ్య, ఎండి రాజ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని బస్టాండ్ సెంటర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంతోపాటు తదితర గ్రామాలలో జెండావిష్కరణలు చేశారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ గఫూర్ పాషా, టౌన్ కార్యదర్శి కోగ్ర రాజు, మండల కమిటీ సభ్యులు గుండెబోయిన రవి గౌడ్, గొల్లపల్లి యాకయ్య, రూప్

వ్యవస్థ మారడం తప్ప వేరే మార్గం లేదు : మంత్రి సీతక్క

దోపిడీ అంతంకావాలంటే వ్యవస్థ మారడం తప్ప వేరే మార్గం లేదనీ మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ, గ్రామపంచాయతీ కార్మికులు ఏర్పాటు చేసిన మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొని జెండావిష్కరించి మాట్లాడారు. ఎటువంటి శ్రమ చేయని కొద్ది మంది చేతుల్లో సంపద పోగవుతోందని అన్నారు. దోపిడీ రహిత సమాజం కోసం ఎర్ర జెండాను ఎత్తిని అమరవీరులకు నివాళులర్పించారు. కార్మికులందరు ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధించుకోవచ్చన్నారు. ఏఐటీయూసీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పీఓలు, ఓపీఓలు సన్నద్ధం కావాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించేలా పీఓలు, ఓపీఓలు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధి పిఓలు, ఏపిఓలకు మే 1, 2 తేదీల్లో, ఓపివోలకు 3వ తేదీన మూడు రోజులపాటు పోలింగ్ నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైనర్లతో శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఎప్పటి కపుడు తెస్తున్న మార్గదర్శకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఎన్నికకు ఎన్నికల కమిషన్ నూతన మార్గదర్శకాలను జారీ చేస్తున్నదని, నిబంధనలను పాటిస్తూ పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మే 13న జరిగే పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ ప్రారంభం నుండి ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ సమయంలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే అనుసరించాల్సిన విధి, విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్‌లో స్లిప్పులను సరిపోల్చి చూడాలన్నారు. మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత తప్పనిసరిగా సిఆర్‌సి చేయాలని తెలిపారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలన్నారు. పోలింగ్ ముగిసే సమయంలో అవసరమైన రిపోర్టులు అందజేయాలని, ఇబ్బందులు ఎదురైతే సెక్టార్ అధికారులకు సమాచారం అందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ వివరాలు నమోదు చేసే 17ఏ రిజిస్టర్, టెండర్ ఓటు రిజిస్టర్ 17 సి, పిఓ డైరీ, పిఓ డిక్లరేషన్ వంటి ఫార్మాట్లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 3 బ్యాలెట్ యూనిట్లు వినియోగించాల్సి ఉంటుందన్నారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ అనుసంధానంపై మాస్టర్ ట్రైనర్లు సూచించిన విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ఇచ్చిన ఆప్షన్ మేరకు నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుటకు అలాగే మరొక ఆప్షన్ ఓటు హక్కు ఉన్న నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగానికి ప్రత్యేక సెలవు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సిబ్బంది మేనేజ్మెంట్ అధికారులు శామ్యూల్, అవి నాష్, ఆర్డిఓ, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగిలాల్ పాల్గొన్నారు.



ఆయిల్ పామ్ సాగులో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆయిల్ పామ్ మొక్కల పరిరక్షణకు వేసవిలో రైతులు నీటి యాజమాన్యం పద్ధతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు తెలిపారు. బుధవారం టేకుమట్ల మండలం గిద్దెముత్తారం గ్రామంలో ఆయిల్ పామ్ తోటలను పరిశీలించి వేసవిలో తోటల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 33,94 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగవుతుందని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి కొత్త ఆకు వస్తుందని, కానీ నీటి ఎద్దడి అలాగే ఉంటే మొగి కొత్త ఆకులు విచ్చుకోవని, సరైన నీటి తడులు ఇస్తే వారం రోజులలో వర్షం వస్తె మొగి ఆకులు విచ్చుకుంటాయని తెలిపారు. వేసవిలో గంట నుండి రెండు గంటల వ్యవధిలో డ్రిప్పర్స్ ద్వారా నీరు అందించాల అన్నారు. మొక్క మొదలు వద్ద పచ్చి రొట్ట ఎరువును, జన్ను విత్తనాలను చల్లాలని, తోటల్లో తేమ ఉండేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. మొక్క మొదళ్లలో తడి ఎక్కువగా ఉండేలాగా ఎండిన ఆకులను, ఎండు మొక్కజొన్న చొప్పను, ఎండు వరిగడ్డిని, తీసేసిన మూగ పుష్పాలను మల్చింగ్ రూపంలో ఏర్పాటు చేయాలని సూచించారు.



గడ్డం వంశీని ఆదరించాలి : శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీని అత్యధిక మెజార్టీతో ఆదరించాలని ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మంథని నియోజకవర్గంలోని మల్హర్‌రావు మండలం కొయ్యూరు గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఐదు (న్యాయ్) గ్యారంటీ పథకాల వాల్ పోస్టర్ ఆవిష్కరించి శ్రీనుబాబు మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ దొందూదొందేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ నాయకుడు మండల రాహుల్, సవేందర్, యూత్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, జంగిడి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే దినోత్సవం



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

138వ అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని ఏటూరునాగారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో కూడా సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ హాజరై మాట్లాడుతూ కార్మికులందరూ ఏకమై హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా మార్చి కార్మికుల హక్కుల్ని బీజేపీ హరించి వేస్తోందన్నారు. బీజేపీ విధానాలను ప్రతిఘటించాలన్నారు. హమాలీ జిల్లా అధ్యక్షుడు బి విష్ణు, కోడి కృష్ణ, చంద్రారెడ్డి, సీఐటీయూ మండల అధ్యక్షుడు బాలోజి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిటమట రమేష్, కార్మిక నాయకులు, కార్మికులు ఎస్‌కే సర్వర్, బొటా రమణ య్య ఎండీ సులేమాన్, జి సత్యం, నారాయణ, తదితరులుపాల్గొన్నారు.

గోవిందరావుపేట :

మండల కేంద్రంతో పాటు చలువాయి, పస్రా దుంపెల్లిగూడెం తదితర గ్రామాలలో సీఐటీయూ గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. పసర గ్రామంలో జిల్లా కమిటీ నాయకులు పొదిల్ల చిట్టిబాబు మేడే విశిష్టత వివరించారు. భవన నిర్మాణ కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు ఉపేంద్ర చారి జెండా ఆవిష్కరించారు. సుందరయ్య నగర్‌లో పల్లపు వెంకన్న ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సీపీఐ(ఎం) గ్రామ కమిటీ అధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడారు. గుడిసెవాసుల సమస్యలు పరిష్కారానికి, హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ నాయకులు బి రెడ్డి సాంబశివ, ఆదివాసి నాయకుడు గొంది రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళ పల్లి :

మండలంలోని రంగాపురం గ్రామంలో హమాలీ సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలి సంఘం అధ్యక్షుడు కీర్తి నర్సింగం, మండలకేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి నిమ్మల రాజయ్య మేడే సందర్భంగా జెండావిష్కరించారు. సీఐటీయూ జిల్లా సెక్రటరీ మోత్కురి కోటి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెరుమాండ్ల రాజయ్య హాజరై మాట్లాడారు. వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమారస్వామి, భూమారావు, మొగిలి, ఎండి నబి, ఏఐటీయూసీ బి కే ఎంయు మండల కార్యదర్శి నేరెళ్ల కుమారస్వామి, కౌడగాని రాజేశ్వరరావు, పసరగొండ పైడి కళ్ళెపెల్లి ముండయ్య, భీమన్న, మహేందర్ పాల్గొన్నారు.

తాడ్వాయి :

మండల వ్యాప్తంగా బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశ, కేజీకేస్, గ్రామపంచాయతీ కార్మికులు, గృహ నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రి కార్మి కులు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్(సీఐటీయూ) జిల్లా కార్యదర్శి కురెందుల సమ్మక్క జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలం గాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు దిగ్గి చిరంజీవి, తెలంగాణ కలిగిన కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు పులి పెద్ద నరసయ్య గౌడ్, నర్సింహా స్వామి, సీఐటీయూ మండల అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి కాట నర్సింగరావు, అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ కార్యదర్శి కురిందుల సమ్మక్క, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం, లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి దానక నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

'శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వాలి'

వెంకటాపురం :

కార్మికుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక వేపచెట్టు సెంటర్‌లో సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నరసింహచారి జెండా ఆవిష్కరించారు. సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గ్యానం వాసు, మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను హాజరై మాట్లాడారు. కార్మికులు చేస్తున్న పనికి తగిన వేతనం ఇవ్వాలని, కార్మికులకు సదుపాయాలు, ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మంగపేట :

మండల కేంద్రమైన మంగపేట, బోరు నర్సాపురం, రాజుపేట గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను మండల కార్యదర్శి జాగటి చిన్న ఆవిష్కరించి మాట్లాడారు. శ్రమకు తగిన ప్రతి ఫలం పొందని అనేక కుటుంబాలు అభివద్ధికి నోచుకోక ఇంకా పేదరికంలో మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు, ప్రసాద్, ఎల్వీ ముత్యాలు, ఆటో యూనియన్ నాయకులు,హమాలీలు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు :

కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని యువైఏఫ్ఐ (భారత సమైక్య యువజన) అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆరోపించారు. సోమవారం అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ఏఐసీటీయూ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. కార్మిక హక్కుల కోసం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. హమాలీ సంఘాలు,భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొయ్యూర్, తాడిచెర్ల, మల్లారం,ఎడ్లపల్లి, కొండంపేట గ్రామాల్లో మేడే వేడుకలు నిర్వహించారు.

గణపురం :

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం లో మేడే వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. చికాగో అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ర్యాలీ తీశారు. కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలోని సముదాయంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, వివిధ ట్రేడ్ యూనియన్ సంఘాలు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం, ఐఎన్‌టియుసి 327, 1104, 1535, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే జెండా విష్కరించారు. ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

గణపురం :

మండలం లోని బుద్దారం గ్రామం లో బస్టాండ్ సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. తాపీ మేస్త్రి పెరుమాండ్ల రాంబాబు, సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘము బుద్దారం గ్రామ కార్యదర్శి మేకమల్ల మొగిలి హాజరై మాట్లాడారు. పోరాటాలతో సీఐటీయూ అనేక కార్మిక చట్టాలను సాధించిందన్నారు. హమాలీ మేస్త్రిలు అల్లేపు నర్సన్న, పంది రవి, మునుకుంట్ల శీనన్న, కుర్రి అశోక్, రాజు, మధు, మార్త రమేష్, పింగిలి రాములు, కాచకాయల రవి, మునుకుంట్ల కుమార్, వడ్డెపెల్లి రాజయ్య, బంక లింగన్న, వడ్డే పెల్లి శంకర్ నల్ల మారి వీరాస్వామి,తాపీ మేస్త్రీలు కుర్రి మల్లేష్, మల్లెవెని సాంబన్న, రాజేందర్, సుధాకర్, రాజు, రాడ్ బెండర్ మేస్త్రిలు బూర భాస్కర్, వెంకట్, తదితర కార్మికులు పాల్గొన్నారు

కోల్‌బెల్ట్ :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం కోల్ బెల్ట్‌లో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏరియాలోని భూగర్భగనులు కేటికే వన్ ఇంక్లైన్, కేటీకే ఫైవ్ ఇంక్లైన్, కేటీకే సిక్స్ ఇంక్లైన్, కేఎల్పి, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్, కేటికే ఓసి టు, త్రీ గనులలో వివిధ కార్మిక సంఘాల నాయకులు ఎర్రజెండాను ఆవిష్కరించారు. సీఐటీయూ కార్యాలయం శ్రామిక భవన్‌లో, ఏఐటీయూసీ కార్యాలయం కొమురయ్య భవన్‌లో, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయం బాతాల రాజు భవన్‌లో, కాంట్రాక్టు కార్మికుల అడ్డాలలో ఎర్ర జెండా ఎగురవేసి మేడే నిర్వహించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొమురయ్య భవన్ నుండి సిక్స్ ఇంక్ లైన్ మీదుగా అం బేద్కర్ సెంటర్ వరకు సింగరేణి కార్మికులు, ఎఐటియుసి కార్యకర్తలతో కలిసి నాయకులు ర్యాలీ నిర్వహించారు.

వాజేడు :

వాజేడు మండలంలో సీఐటీయూ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించారు. వాజేడు, గుమ్మడిదొడ్డి, వీరాపురం, చెరుకూరు, కృష్ణాపురం, ధర్మవరం, జగన్నాథ పురం, కొంగల మండపాక పూసురు, ఎడ్జెర్లపల్లి, గణపురం కొప్పుసురు, ప్రగాళ్లపల్లి, అరుగుంటపల్లి, బొల్లారం గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. భవననిర్మాణ సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో మేడే జెండాలు ఎగరావేశారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాట్లాడుతూ బీజేపీని ఓడించి కార్మికుల హక్కులను కాపాడే పార్టీలను ఆదరించాలని పిలుపునిచ్చారు. నాయకులు, దామోదర్ కష్ణబాబు, దేవయ్య సౌమ్య సంతోష్. పూనెం కష్ణబాబు, బద్ది ఆదినారాయణ, జెజ్జరీ ఆదినారాయణ, సదక్రిన్, అంగాల వెంకటస్వామి, శాంతకుమారి పాల్గొన్నారు.

మహదేవపూర్ :

మహదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా మే డే వేడుకలను నిర్వహించారు. పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ వర్కర్లు, హమాలీ కార్మికులు, తదితర కార్మికులు పాల్గొన్నారు. మహదేవపూర్ మండల కేంద్రం తోపాటు సూరారం, కాళేశ్వరం అంబటిపల్లి గ్రామాల్లో మేడే వేడుకలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్మికులకు మండల అధ్యక్షులు కేసర్ సింగ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.



మహదేవపూర్:

మహదేవపూర్ మండలం అంబటిపల్లిలో బుధవారం హమాలీ సంఘం భవనం వద్ద హమాలీ సంఘం అధ్యక్షులు సంబరాతి సారయ్య, ఉపాధ్యక్షులు చింత వెంకన్న ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఎర్రజెండాను ఎగు రవేశారు. సారయ్య, వెంకన్న, రాములు, శంకరయ్య, పరశురాం, సాగర్, రాజయ్య, సురేష్, సాంబయ్య. సంతు, ప్రకాష్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



మేడే స్ఫూర్తితో మోడీని ఓడించాలి

- ఇండియా కూటమి అభ్యర్థులను ఆదరించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

మేడే స్ఫూర్తితో మోడీని ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థులను ఆదరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయం వద్ద మేడే సందర్భంగా జెండాను వి రాజయ్య ఆవిష్కరించారు. వీరాచారి స్థూపం వద్ద జెండాను మేకల మహేందర్ ఆవిష్కరించారు. కారల్‌మార్క్స్ కాలనీలో జెండాను శేఖర్ ఆవిష్కరించారు. మల్లు స్వరాజ్యం స్మారక భవన్ వద్ద జెండాను వీ లక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ.. పదేండ్ల మోడీ పాలనలో కార్మికులకు, ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. మే 13న జరిగే సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని గద్దె దించాలన్నారు. 49 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పెట్టుబడు దారులకు అనుకూలంగా చట్టాలను చేశారన్నారు. 24 జాతీయ బ్యా ంకులను 12 బ్యాంకులుగా కుదించారన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలన్న మోడీ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. రైతుల పంటకు మద్దతు ధరకు చట్టాన్ని చేయలేదన, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశాడన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టం చేయకుండా పోడు రైతులకు పట్టాలివ్వకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. పెరుగు తున్న ధరల్ని అదుపు చేయలేయట్లేదన్నారు. జీరో అకౌంట్ లో రూ.15 లక్షలు ఇస్తామని మాట తప్పాడన్నారు. సిబిఐ, ఈడి, ఐడీలను ఉప యోగించి ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నాడన్నారు. గవర్నర్ల వ్యవస్థను ఉపయోగించి ప్రతిపక్ష ప్రభుత్వాలను లొంగ దీసుకుంటున్నాడన్నారు. రాజ్యాంగాన్ని మారి మనధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టేందుకు కుట్రలు చేస్తున్నట్టు ఆరోపించారు. దళితులు గిరిజనులు ఆదివాసీలు, మహిళలపై దాడులు, హత్యాచారాలు పెరిగిపోయాయని ఆరోపించారు. మోడీని గద్దదించేందుకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఏ రమేష్, శేఖర్, ప్రభాకర్, గట్టు శంకర్, రాజేందర్, సారయ్య, సౌందర్య, గోమాత, రజిత, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తిని కొనసాగించాలి : ఏఐటీయూసీ



నవతెలంగాణ-భూపాలపల్లి

పోరాట యోధుల ఆశయాలను కొనసాగిస్తూ మేడే స్ఫూర్తితో కార్మికులు పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో 138వ మే డే వేడుకలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజ్‌కుమార్ పాల్గొని మేడే జెండావిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రైవేటు విధానాన్ని అమలు చేస్తున్నాడన్నారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

జిల్లా కేంద్రంలో మే డే భారీ ర్యాలీ..

138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవనం నుండి 6 ఇంక్లైన్ మీదుగా రాజీవ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి, కొరిమి రాజ్ కుమార్, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శిలు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, గంగసరపు శ్రీనివాస్, ఎం విజేందర్, ఎండి ఆసిఫ్ పాషా, పట్టణ కార్యదర్శి ప్రవీణ్, శ్రీకాంత్, జోసెఫ్, బ్రాంచ్ నాయకులు తాళ్ల పోశం, అన్ని జనుల ఫిట్ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థను భుజాలపై మోసేవారే కార్మికులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నిర్దిష్టమైన పని గంటలు అనేవేమీ లేకుండా నిరంతరం దేశ ఆర్థిక వ్యవస్థను భుజాలపై మోసేవారే కార్మికులని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జంగేడు గ్రామంలో మే డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్మిక చట్టాల ఫలాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. జిల్లాలో కార్మికులకు ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని తెలిపారు. కార్మిక నాయకులు కొండముచ్చుల రఘు, జంగా కష్ణమూర్తి, పొక్కూరి రమేష్, కొత్తపెల్లి కుమార్, జంగం కుమార్, గూడెపు కార్తీక్, నిమ్మల శంకర్, గూడెపు రాజయ్య, మోర్పురి ఓదెలు, శివరాజ్, శ్రీనివాస్, దుర్గం కృష్ణస్వామి, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం మే 2, 2024 www.navatelangana.com

కాళేశ్వరం ఆలయంను పెద్దపల్లి ఎలక్షన్ అబ్సర్వర్ రవిష్ గుప్తా సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంను బుధవారం పెద్దపల్లి ఎలక్షన్ అబ్సర్వర్ రవిష్ గుప్తా సందదర్శించారు. ముందుగా వారికి అర్చకులు రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలో అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం చేయించారు. అనంతరం అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఏమార్వో ప్రహ్లాద్ రాథోడ్, మహాదేవపూర్ సీఐ రాజేశ్వరరావు, కాళేశ్వరం ఎస్సై భవానిసేన్ ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు

వేసవి వాలీబాల్ శిక్షణా తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్



జిల్లా ఉపాధి పారిశ్రామిక సంస్థ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు వాలీబాల్ కబడ్డీ క్రికెట్ ఇతర ఆటలకు నెలరోజులపాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్పిహైస్కూల్‌లో వాలీ బాల్ శిక్షకులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు కే గంగయ్య ఇబ్రహీం, సిరిపురం శ్రీనివాస్, మెరుగు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ ప్రధాని అయితే ప్రజల కష్టాలు తీరుతాయి

- కడియం కావ్య గెలుపు కోసం పనిచేయాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో దేశ ప్రజలు కష్టాలను దగ్గరి నుండి చూశారని, రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రజల కష్టాలన్నీ తీరతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని నాగారం, ఆజంనగర్, పంబాపూర్, గొల్లబుద్దారం, రాంపూర్, ఆముదాల పల్లి, కమలాపూర్ గ్రామాలల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ విస్తృతంగా పర్యటించారు. భూపాలపల్లి రూరల్ మండల అధ్యక్షుడు సుంకరి రామ చంద్రయ్య అధ్యక్షతన ఆయా గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 5 గ్యారంటీలను అమలు చేశామని గుర్తు చేశారు. ప్రధాని మోడీ పాలనలో అదానీ, అంబానీ ఆస్తులు పెరిగాయని అన్నారు. వరంగల్‌లో డాక్టర్ కడియం కావ్య



గెలుపునకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఆగస్టు 15న రుణమాఫీని అమలు చేస్తామని ప్రతీ మీ టింగ్‌లో ముఖ్యమంత్రి చెప్తున్నప్పటికీ, కొందరు దాన్ని తప్పు దారి పట్టించేలా మాట్లాడుతున్నారని అన్నారు. అటువంటి వారికి ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని సూచించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అక్కడ కూడా ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందులో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలంటే, ప్రతీ కార్యకర్త సైనికుడిగా పని చేసి గెలుపునకు కృషి చేయాలని కోరారు. వరంగల్‌లో గెలు పొంది రాహుల్ గాంధీకి గిఫ్ట్‌గా ఇద్దామని కోరారు.

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

పర్యటన మధ్యలో నాగారం గ్రామానికి చెందిన రాయి నవేని కమలాకర్, అందే రామకష్ణ లు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారిని ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

ఆజంనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే సత్యనారాయణరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఇప్ప నపెల్లి అంజయ్య, వావిలాల రమ, కల్లెపెల్లి రజిత, కొయ్యల శ్యామల, పుల్యాల రాయమల్లు, కొయ్యల స్వామి, మంచినీళ్ల రాజయ్య, పలువురు ఉన్నారు.



పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వినయ్ కుమార్

నవతెలంగాణ - ములుగు

కార్మికులకు పని చేసే ప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించాలనీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వినయ్‌కుమార్ అన్నారు.జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బుధవారం బండారుపల్లి గ్రామంలోని జెఎచ్ఎన్ ఇటుక బట్టీలో పని చేసే కార్మికులతో ప్రపంచ మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వినయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ బాలలతో పని చేపించుకోకూడదని, కార్మికులు వారి పిల్లలను పాఠశాలకు పంపించాలని తెలిపారు. కార్మికులకు పని చేసే ప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత యజమానిపై ఉంటుందని తెలిపారు. లేని పక్షంలో లేబర్ ఆఫీసర్ కి కానీ, న్యాయ సేవ సంస్థ ని సంప్రదించవచ్చున్నారు. అనంతరం కార్మిక దినోత్సవ ప్రాముఖ్యత వివరించారు. అనంతరం ములుగు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి వినోద మాట్లాడుతూ కార్మికులు అందరు ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోగలుగుతారని అన్నారు. అనంతరం చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ మేకల మహేందర్ మాట్లాడుతూ పని చేసే స్థలంలో నీరు నీడ పిల్లల రక్షణ కోసం యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఉచిత న్యాయం పొందే అంశంపై వివరించారు. కార్మికుల దినోత్సవ సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ములుగు లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తొమ్మిది మందికి లేబర్ కార్డ్స్, నలుగురికి ఈశ్రమ్ కార్డ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి చంద్రయ్య, ఏజిపి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ. కే సునీల్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-మహాదేవపూర్

బాధిత నిరుపేద కుటుంబానికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో పూసవేర్ల కులానికి చెందిన పొదిల సారక్క అనారోగ్యంతో మృతిచెందింది. కనీసం ఆమె దహన సంస్కారానికి కూడా డబ్బులు లేని పరిస్థితి లో బాధిత కుటుంబం ఉంది. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి విషయం తెలియజేయడంతో స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అంతక్రియలు కూడా చేయించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరాతి పోచన్న, జోడ స్వామి, ప్రేమ్, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాక అధ్యక్షుడు కాటూరి నాగయ్య తండ్రి వెంకటయ్య మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జి పూజారి సురేందర్ పరామర్శించారు. వెంకటయ్య మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఏంపల్లి సమ్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల యూత్ గౌరవ అధ్యక్షులు జంగం భాను, మండల సీనియర్ నాయకులు పూజారి ఆదినారాయణ, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, పల్లె శోభన్, తదితరులు పాల్గొన్నారు.



బాలికపై వేధింపుల ఘటనలో వ్యక్తికి మూడేండ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఓ బాలికను శారీరక వేధింపులకు గురి చేసిన వ్యక్తికి మూడేళ్ళపాటు భూపాలపల్లి కోర్టు జైలు శిక్ష విధించిన్నట్లు కొయ్యూర్ ఎస్ఐ నరేష్ బుధవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని వళ్లెంకుంట గ్రామ పరిధి శాలపల్లికి చెందిన వేల్పుల శ్రీకాంత్ ఓ బాలికపై అత్యాచారా యత్నానికి పాల్పడిన నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా జడ్జి నారాయణ బాబు మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించారని తెలిపారు. ఈ కేసులో ట్రయల్ సక్రమంగా నడిపించి శిక్ష పడేలా చేసిన ఇన్వెస్టిగేషన్ అధికారి బి స్వామి, ఇందులో భాగస్వాములైన స్పెషల్ పిపి విష్ణు వర్ధన్‌రావు, కాటారం సిఐ నాగార్జున రావు, కొయ్యూర్ ఎస్ఐ నరేశ్, కోర్టు పిసి రమేష్, డబ్ల్యూ పిసి వరలక్ష్మి లను భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కారే, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

దేశంలో కాంగ్రెస్ రాబోతుంది : మంత్రి సీతక్క

- పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ

నవతెలంగాణ-ములుగు

దేశంలో కాంగ్రెస్ రాబోతుందని, రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారని మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. ములుగు మండలం లోని ఇంచేర్ల, జంగాల పల్లి,జగ్గన్న పేట, మల్లం పల్లి మహమ్మద్ గౌస్ పల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించి ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడే ఉపాధి హామీ తీసుకొచ్చి పేదలకు పని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అనానరు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.400 ఇస్తామని కేంద్రంలో అధికారంలోకి రాలేమని తెలిసిన బీజేపీ, ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతూ జైల్లో పెడుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం జీఎస్టీ తీసుకువచ్చి రూ.54 లక్షల కోట్లను పేదల నుంచి వసూలు చేశారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారని, ఇప్పటి వరకు ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు పదేళ్లలో కూడా నెరవేరలేదన్నారు. జన్ ధన్ ఖాతాలో రూ.15 లక్షలు వేశారా ఒక్క సారి ప్రజలు ఆలోచన చెయ్యాలన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చెయ్యడమే లక్ష్యమని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్



పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేశామన్నారు. బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేశారని విమర్శించారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు 10 లక్షల జీవిత బీమా ఇస్తామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

లోక్ సభ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి

లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం ఇతర ఉన్నతాధి కారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, వెబ్ కాస్టింగ్ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో నిర్వహించారు. స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ పార్లమెంట్ స్థానానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవీఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్‌కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న



రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు, రాజకీయ పార్టీలకు అందించాలని అన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించామని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని అన్నారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ పోలింగ్ స్లిప్పు లు పంపిణీ ప్రక్రియ 56 శాతం పూర్తి అయినట్లు తెలిపారు. 5వ తేదీ వరకు పూర్తిగా ఓటర్ స్లిప్పులు పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేశామని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామన్నారు. హెూమ్ ఓటింగ్ షెడ్యూల్, వివరాలు పోటీలో ఉన్న అభ్యర్థులకు అందజేశామని అన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేందద్రం ఏర్పాటు చేశామని, రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్ కు పోలింగ్ సామాగ్రి తరలించేందుకు కట్టుదిట్టమైన భద్రతతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తీవ్ర వాద ప్రభావిత ప్రాంతమైన జిల్లాలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగనుందని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, సీసీ కేమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 3837 ఎపిక్ కార్డులు వారంలోగా పంపిణీ చేస్తామని అన్నారు. సువిద యాప్ ద్వారా ఇప్పటి వరకు 97 వివిధ రకాల అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు, ఎంసి ఎంసి కన్వీనర్ శీలం శ్రీనివాస్, రెవెన్యూ డివిజన్ అధికారి మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీని నిలబెట్టుకున్న మంత్రి సీతక్క

- పంభాపూర్ శివాలయానికి ప్రహరీ నిర్మాణం
- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

నవతెలంగాణ - తాడ్వాయి



పంబాపూర్, దాని పరిసర గ్రామాల ప్రజల ఎన్నో సంవత్సరాల కల నెరవే రింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హా మీలో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీ ణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క గ్రామంలోని శివాలయానికి ప్రహరీ నిర్మిస్తానని వాగ్దానం చేసింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే పంబాపూర్ శివాలయానికి రూ.5 లక్షలతో ప్రహరీ నిర్మించారు. శివాలయానికి ప్రహరీ లేకపోవడంతో ప్రజలు, సందర్శకులు ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఆ ప్రహరీ నిర్మాణంతో ఇబ్బందులు తప్పాయి. ప్రశాంతంగా వచ్చి ఆలయంను సందర్శిస్తున్నారు. కాగా ఇంకా కొంత నిర్మాణం పూర్తయ్యేది ఉంది. త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఎన్నికల హామీ నిలబెట్టుకుని ప్రహరీ నిర్మించినందుకు మంత్రి సీతక్కకు పంబాపూర్ గ్రామస్తులు, సమీప గ్రామాల ప్రజలతోపాటు పలువురు హర్షం వ్యక్తం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



'కడియం శ్రీహరి, కావ్యకు తగిన బుద్ధి చెప్పాలి'

నవతెలంగాణ-గణపురం

చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకునే విధంగా జాతి పేరుతో రిజర్వేషన్ సదరు నాయకులను ఎదగనీయకుండా చేసి వారి భవిష్యత్తును చిన్నాభిన్నం చేసిన కడియం శ్రీహరి, అతని కూతురు కడియం కావ్యకు వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నాయకులు వేల్పుల సూరన్న అంబాల చంద్రమౌళి, గాజుల బిక్షపతి, బొల్లి బాబు డిమాండ్ చేశారు బుధవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు గ్రామాలలోకి వారు రాకుండా అడ్డుకుందామని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్ కుట్ర బుద్ధిని ఎండగడదామని అన్నారు. మాదిగలను రాజకీయంగా అనగదొక్కి ఎంపీ టికెట్ తెచ్చుకున్న కావ్యను ఓడించి కడియం శ్రీహరికి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి అంతడుపుల సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, ఇంజపెల్లి రవికుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



భారీ మెజారిటీతో ఆదరించాలి : గౌతం

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్‌ను బారి మెజారిటీతో ఆదరించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు బట్టర్ శెట్టి గౌతం అన్నారు. బుధవారం గౌతం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత విద్వేషాలను రెచ్చగొట్టే పార్టీలను, అధికారం కోసం ఆరాటపడే పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని గెలిపించుకుంటేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచిన బలరామ్ నాయక్‌ను ప్రజలు అత్యధిక మెజారిటీతో పార్లమెంట్‌కు పంపించాలని కోరారు.

కార్మికులు, శ్రామికులు ప్రగతి నిర్మాతలు : మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కార్మికులు, శ్రామికులు ప్రగతి నిర్మాతలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) ను పురస్కరించుకొని మంత్రి కొండా సురేఖ కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు, శ్రామికుల భాగస్వామ్యం లేకుండా ఏ వ్యవస్థ అభివృద్ధి చెందలేదన్నారు. నేడు మనం చూస్తున్న దేశ రూపురేఖలు తమ రక్తాన్ని స్వేదంగా చిందించిన కార్మికుల ఆనవాళ్ళని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఆర్థిక దోపిడీ, అసమానతలను రూపుమాపి సమ సమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని మంత్రి చెప్పారు.

అనేక ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించి కోట్లాదిమందికి ఉపాధిని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కనీస వేతన చట్టం, ఉపాధి హామీ పథకాలు కార్మిక సంక్షేమం, వికాసం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి మచ్చుతునకలని మంత్రి పేర్కొన్నారు. కార్మిక, కర్షక వర్గాల సంక్షేమమే లక్ష్యంగా గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బోర్డు, శ్రామిక్ న్యాయ్, కిసాన్ న్యాయ్ హామీలను కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని మంత్రి సురేఖ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే శ్రామిక లోకానికి మంచి రోజులు వస్తాయని అన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వానికి కార్మికులంతా సంఘటితమై పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు.

ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు









నవతెలంగాణ-హనుమకొండ

తెగిపడ్డ ఆ శిరస్సు చెప్పిన రహస్యం 'మే' డే అని సీఐటీయూ హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి అలకుంట యకయ్య అన్నారు. బుధవారం 31వ డివిజన్ దాయల్ నగర్, ఆర్‌ఈసి సెంటర్ లో మే డే ను పురస్కరించుకుని జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం లక్షలాది కార్మికులు రక్తం చిందించిన రోజు, నెత్తుటి జెండాలు ఎగిసిన రోజు, అటువంటి ముఖ్యమైన రోజు ఇప్పుడు మసకబారుతోంది అన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అని మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ నాడు ప్రవచిస్తే నేడు ఎక్కడికక్కడ రాజీ పడే,సర్దుకు పోయే నయా ఉదారవాద వర్గం తయారైందని అమర వీరుల త్యాగాల్ని అపహాస్యం చేసే దుస్థితికి తీసుకు వచ్చిందని అన్నారు. ప్రపంచీకరణ, సోషలిస్టు పతనం, విభజించు పాలించు తీరు,ధన ప్రవాహం,అవతలి వాళ్లను తొక్కయినా సరే పైకి ఎదగాలనుకునే కెరియరిజం..ఇలా వీటన్నిటి మధ్య పని గంటల ఊసే ఆవిరైంది.చివరకు కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే హక్కుకూ కష్టకాలం వచ్చింది. ఇండియాలో 44 కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసి పోతున్నాయి. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ పరిశ్రమలు కార్పొరేట్ సంస్థల పరమవుతున్నాయి. అవినీతి, బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం ఆశ్రితపెట్టుబడిదారితనం రాజ్యమేలుతోంది. బి.ఎస్.ఎన్.ఎల్, ఎల్ఐసీ, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, రైల్వే వంటి లాభసాటి సంస్థల్ని ఇప్పటికే అమ్మకానికి పెట్టారు. వ్యాపారాల పేరిట వందల వేల కోట్లు రుణాలు తీసుకుని బ్యాంకులకు నామం పెట్టి విదేశాలకు చెక్కేస్తున్నా, బ్యాంకుల్ని దివాలా తీయిస్తుంటే ప్రతిఘటించాల్సిన కార్మిక వర్గం ప్రేక్షకపాత్రకు పరిమితం కారాదు. అదంతా ఈ దేశ శ్రామిక వర్గం సాధించిన ఉత్పత్తి సంపదల ప్రతిఫలం కదా? కానీ కార్మికవర్గ పోరాట స్వభావాన్ని, చైతన్యాన్నీ దెబ్బతీయడానికి పాలకపక్ష సహకారం పొందడంలో నయా పెట్టుబడిదారీ వర్గం విజయం సాధించింది. పాలకుల పలుకుబడి ముందు కొండకచో న్యాయ వ్యవస్థ సైతం కళ్లకు గంతలు కట్టుకుంది. అందుకోసం తలపెట్టే సమస్త ఉద్యమాల్లో కార్మిక, కర్షక,అణగారిన బడుగు, బలహీన వర్గాలు చేయి చేయి కలిసినడిచి నయా బానిసత్వానికి ముగింపు పలకాలి. అందుకు స్ఫూర్తిగా చికాగో అమర వీరులకు స్ఫూర్తితో నడవలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం సంపత్, ఎన్నాం వెంకటేశ్వర్లు, శ్రీకాంత్,సతీష్, మనోహర్, వెంకన్న, రవి, కరుణాకర్, తిరుపతి, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండ అశోక జంక్షన్ మునిసిపల్ వార్డు ఆఫీసు వద్ద సిఐటియు, టిఎంఆర్పిఎస్, యూనియన్ల ఆధ్వర్యంలో మే డే ఉత్సవం ఘనంగానిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి. ఉప్పలయ్య మాట్లాడుతూ 12 గంటలు పనిచేస్తున్న కార్మికులను వెంటనే 8 గంటలు చేయాలని కోరడం జరిగింది, వేతన సవరణలు పెంచాలి రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితి కార్మికుని జీవితం అన్నారు. కార్మిక వర్గం పట్ల అనుసరిస్తున్న బిజెపి కార్మిక ఇద్దరికే విధానాలను ఎండబెడుతూ రాబోయే పార్లమెంట్ రాజ్యాంగాన్ని మారుస్తానన్న బిజెపిని చిత్తుగా చిత్తుగా ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఏల్పుల ధర్మరాజు, టి.ఎం.ఇడబ్ల్యూఎ జిల్లా అధ్యక్షుడు రాజారపు భాస్కర్, జిల్లా కార్యదర్శి బొట్ల రమేష్, సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మున్నంగి రఘు, సిఐటియు మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాతంగి నవనీత, డెంగ్యూ దామోదర్, జవాన్ల రాము, మారపాక అనిల్, ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసి హనుమకొండ జిల్లా సమితి,షాప్ షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలోమే డే , జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. షాప్ షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి అనుబంధం ఆధ్వర్యంలో, వేల్పుల వీరేశం పటేల్అధ్యక్షతన హనుమకొండ లోని ఆర్. జీవన్ లాల్ కాంప్లెక్స్, యందు నాగనబోయిన సాంబయ్య చేతుల మీదుగా మే,డే , జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో, వేల్పుల వీరేశం నాగనబోయిన సాంబయ్య గట్టికొప్పుల శివ, కోమటి రమేష్ , లావణ్య, వాణి,పిండి లక్ష్మణ్, వల్లెపు మంజుల, పోతుల రమ, ఏం సాని ప్రియాంక, ఆవుల కవిత, ఉప్పుల రమేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు , గట్టికొప్పుల రమేష్ సామల రవి,తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం దుగ్గొండి మండలంలోని కార్మికులు ఘనంగా మేడే దినోత్సవాన్ని జరుపుకున్నారు. మండలంలోని గిర్నిబావి లో సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో పతకావిష్కరణ గావించి అమరవీర కార్మికులకు శ్రద్ధాంజలి ఘటించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద యంసిపిఐ ఆధ్వర్యంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నుండి జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో సిపియం నాయకులు ఈసంపెల్లి బాబు, పుచ్చకాయలు కష్టారెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, బోళ్ల సాంబయ్య, పుచ్చకాయలు చంద్రారెడ్డి, అక్కపెల్లి సుధాకర్, యంసిపిఐ నాయకులు కుసుంభ బాబురావు, రాజాసాహెబ్, గటిక ప్రభాకర్, భవన నిర్మాణ సిఐటియు కార్మికులు బొజ్జ సంపత్, గోర్కటి సంపత్, తప్పెట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : మండల కేంద్రంలోని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ఎర్రజెండాను ఎగరవేశారు. ఈ మే డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ హాజరై జెండా ఎగురవేసి మాట్లాడారు. కనీస వేతనము 26 వేల రూపాయలు అని ఆయన అన్నారు. బీజేపీ ప్రభుత్వము 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్ లు తెచ్చిందన్నారు. ఈ కోడ్ ల వల్ల కార్మికు లు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోతున్నారని సమ్మె హక్కులను కాల రాస్తుందన్నారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పెంచాలని నిర్ణయించిందన్నారు. కోట్లాది మంది అసంఘటిత రంగాల కార్మికులకు వర్తింపజేసే ఈపీఎఫ్ పై నెలకు పదివేల రూపాయలు పెంచడానికి బిజెపి ప్రభుత్వము మనసు ఒప్పడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, స్కీం వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించడం లేదన్నారు. 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి ప్రభుత్వము తన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేల కోట్లు లాభాలను కట్టబెడుతుందన్నారు. 2019 చట్ట సవరణ ద్వారా దేశంలోని సుమారు 16 కోట్ల మంది రవాణా రంగంలో కార్మికుల ఉపాధి దెబ్బతిందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో జెండాని ఎగురవేశారు. హసన్ పర్తి, చింతగట్టు, నాగారం, జయగిరి, సిద్ధాపూర్, పల్లె వేల్పుల, చేపల కేంద్రం సెంటర్ లలో జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జనగాం శీను, కుక్కముడి రాజు, శీను, మొగిలి, శ్రీవాణి, వనజ, లలిత, సతీష్, బిక్షపతి, సుజాత, నాగరాజ్, రమేష్, బాబు, సౌందర్య, రాజమ్మ రాజయ్య కార్మికులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : దేశంలో ప్రజలను పట్టిపీడించే దోపిడీదారులు రాజ్యం పోయి దేశ సంపద సృష్టిస్తున్న కార్మికుల రాజ్యాం కొరకు పోరాడుదాం అని కార్మిక కర్షక హక్కులకై నిరంతరం కృషి చేద్దామని సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. మేడే సందర్భంగా ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలోని గ్రానైట్ కార్మికులతో మే డే జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కార్మికులు కర్షకులు ఈ దేశ నిర్మాతలని వారి హక్కులను బిజెపి కాలరాస్తుందని ఈ ఎన్నికల్లో పతనం కాక తప్పదని హెచ్చరించారు. అమెరికా నగరం చికాగో పట్టణంలో లక్షలాదిమంది కార్మికులు 12 గంటల పని విధానం రద్దుయ్యే వరకు పోరాడి వేలాది మంది కార్మికులు ఆత్మబలిదానం చేసిన రోజు మే డే దినోత్సవం అని తెలిపారు. సమస్త ప్రజలకు మేడే శుభాకాంక్షలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం కార్మికుల చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో కార్మిక కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందని అన్నారు. సీఐటీయూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహిస్తుందని భూమి బుక్తీ విముక్తికై సాగిన తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా కనీస వేతనాలు కార్మిక హక్కులు పనిగంటల కోసం భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పి రవీందర్, కార్యదర్శి సారయ్య, కోశాధికారి సురేష్, కొమ్ముల భద్రయ్య, కక్కర్ల నాగేశ్వరరావు, రాజు, గోవర్ధన్, బిక్షపతి, రాజబాబు, హరికష్ణ లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

శాయంపేట : చికాగో నగరంలో పుట్టిన కార్మిక ఎర్రజెండా అనుబంధ సంస్థ ఎఐటియుసి కార్మికులకు అండగా ఉండి పోరాటాలు చేసి 44 చట్టాల హక్కులను సాధించిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. మేడే ను పురస్కరించుకొని బుధవారం మాందారిపేట మూలమలుపుల వద్ద గుడిసెల ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా బిక్షపతి పాల్గొని జెండాను ఎగరవేశారు. శాయంపేటలో సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం, మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, టిసిపిఐ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య సిపిఐ జెండాలను ఎగురవేశారు. చేనేత సొసైటీలో కార్మిక సంఘం నాయకులు ఆకునూరి జనార్ధన్, బూర మొగిలి, రంగు అనిల్ కుమార్, వలపదాసు చంద్రమౌళి, మంత్రి అశోక్ జెండా ఎగురవేశారు. ప్రగతి సింగారంలో సిపిఎం నాయకులు చిలకల కొమురయ్య, మాదాసు తిరుపతి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ ఉస్మాన్, పల్నాటి రాంబాబు, భోగి రమ, రమేష్, కనకయ్య, మైనుద్దీన్, గౌసియా, అంకేశ్వరపు ఐలయ్య, ఆడేపు అశోక్, తట్ల రమేష్, బోయిని శ్రీనివాస్, బిల్ల పాణి, చిలకల రాజయ్య, కార్మికులు పాల్గొన్నారు. మండల పరిధిలోని 24 గ్రామాలలో తాపీ మేస్త్రి సంఘం నాయకులు ఎర్రజెండాలను ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు.

ఐనవోలు : మేడే స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని సిపిఎం పార్టీ ఐనవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మండల కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు పర్వతాలు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మేడే సందర్భంగా వెంకటాపురం కే నారాయణ రెడ్డి, ఐనవోలు మండల కేంద్రం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య, సింగారంలో సింగారపు దాసు, ములకలగూడెం తాజా మాజీ సర్పంచ్ బండి పర్వతాలు, గర్నెపల్లిలో జెండాలు ఎగరవేయడం జరిగింది. వీరితో పాటు పాటు మండలంలో వివిధ గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మతోన్మాదం నశించాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి లౌకిక రాజ్యాన్ని కాపాడుకుంటాం. రాజ్యాంగాన్ని రక్షించుకుంటాం. సిపిఎం జిందాబాద్ మేడే వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి లింగయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎలక్షన్లలో బిజెపి, బీఆర్ఎస్‌ని చిత్తుచిత్తుగా ఓడించి ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ను అధిక మెజార్టీతో గెలిపించాలని లింగయ్య ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆరూరి కుమార్, పార్టీ మండల కమిటీ సభ్యులు గుండెకారి మహేందర్, కొంకాల నారాయణరెడ్డి, జె కుమారస్వామి, సంపత్, పి రమేష్ నాయకులు ఏ శ్రీనివాస్, మడిగే నాగరాజు, దీకొండ ఉప్పలయ్య, గుండెకారి బాబురావు, బొమ్మ కంటి యాకయ్య, వరికాల గోపాల్, చిరంజీవి, రాములు బజారు సాంబయ్య, ప్రభాకర్, రాజ గౌడ్, కుమారస్వామి నరసయ్య, నరేష్, లెంకలపల్లి నరసయ్య, మైరాం తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా బుచ్చిరెడ్డి పాల్గొని పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడీని ఎదిరించి, శ్రమ శక్తి గెలుపొందిన గొప్ప దినం మేడే అని అభివర్ణించారు. కార్మికుల చెమట చుక్క ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఫలాలని, సంపద సృష్టికర్తలు కార్మికులే అని కొనియాడారు. ప్రగతి పూర్వక సమాజ నిర్మాణానికి చేయూతనిచ్చే, శ్రామికుల హక్కులను కాపాడడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిందం రవి, మారేపల్లి రవీందర్, రఫీ, రాజు, ప్రపంచ రెడ్డి, శంకర్, పైడి పాల్గొన్నారు.

ధర్మసాగర్ : ఘనంగా మేడే వేడుకలను మండల కేంద్రంలో, మండలంలోని ముప్పరం గ్రామంలో కార్మికుల ఎర్రజెండా ఎగురవేసి నిదానంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చిలుక రాఘవులు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారికి ప్రభుత్వం కార్మికుల హక్కులను పూర్తిస్థాయిలో అందించి ఆదుకోవాలని అన్నారు. కార్మికులు ప్రమాదవశాత్తు గాయపడిన మెరుగైన వైద్యం చేయించి వారికి ప్రభుత్వ పరంగా బీమా సౌకర్యాన్ని కల్పించాలని ఆరోపించారు. కార్మికులు సమాధానాలు మరణం సంభవిస్తే వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు అన్ని విధాలుగా ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.పని ప్రదేశాలలో కనీస అవసరాలను ఉండే విధంగా చూడాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రమేష్, ఆరుగురు భాగ్య, లక్ష్మి,అరుణ గంగారపు రమేష్, సదానంద, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : సుందరయ్య నగర్ కాలనీలో మే డే సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా కమిటీ సభ్యురాలు, లోకిని స్వరూప, హనుమకొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా, ప్రధాన కార్యదర్శి, గుమ్మడి రాజుల రాముల, జెండా ఎగరవేశారు. సిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, హమాలీ సంఘం, ఇతర సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో, కమిటీ సభ్యులు, అంబాల మమత, దుంపేటి, అరుణ,,రేణుక, గొల్లె రాధ, పంగ ఎలీషా, ముద్ర కోళ్ల యాదగిరి, తూర్పాటి శ్రీను, ముద్రకుల వెంకటేష్, అన్న రాజ్ కుమార్, పాల్గొన్నారు.

ఎన్‌జీవోస్ కాలనీ : నవ సమాజ నిర్మాణం కోసం పునాది రాళ్లు వేస్తూతమ రెక్కల కష్టాన్ని చాటుకోకుండాతమలోనే దాచుకుంటున్న కార్మికులకు శ్రామికులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మే డే శుభాకాంక్షలు తెలిపారు. మే డే సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ట్రై సిటీ ఆటో డ్రైవర్స్ యూనియన్ మరియు కాజీపేట ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సిరిల్ లారెన్స్ అధ్యర్యంలో కాజీపేటలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని కార్మిక జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో సిరిల్ లారెన్స్ గిఫ్ట్ గా టిఫిన్ బాక్స్ లు పంపిణి చేశారు. 47 వ డివిజన్ ఈఎల్ఎస్ రైల్వే క్వార్టర్స్ వద్ద ఐఎన్టియుసి గ్రేటర్ వరంగల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మే డే కార్యక్రమంలో ఫాతిమా నగర్ కాజీపేట్ 61 వ డివిజన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జెండావిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్ సయ్యద్ విజయశ్రీ రజాలి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు కూర వెంకట్, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమార్, గోల్కొండ రాంబాబు, రావుల సదానందం, షేక్ అజ్గర్, ఆంజనేయులు, సంతోష్, గజపాక రమేష్ టి. మానస, ఇప్ప శ్రీకాంత్,ముచ్చు బిక్షపతి, పోగుల జాక్సన్, తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరు తో పాటు వివిధ గ్రామాలలో హమాలి, భవన నిర్మాణ, వ్యవసాయ, ఆటో రంగాలతో పాటు వివిధ రంగాల కార్మికులు జెండా ఎగురవేసి మే డే ను ఘనంగా నిర్వహించారు. కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు పనిచేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రం వేలేరు హమాలీ కార్మికుల సంఘ అధ్యక్షులు కే నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలలో ఆ సంఘ నాయకులు గుండు వీరయ్య, సూత్రపు రాజు, దబ్బేటా సాంబరాజు, బొమ్మెర బోయిన అనిల్, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు కాయిత మాధవరెడ్డి, విజయపురి మల్లికార్జున్, భూలక్ష్మి-కరుణాకర్, బిల్లా యాదగిరి, సద్దాం హుస్సేన్, తదితరులతో పాటు హమాలీ కార్మికులు వివిధ కార్మిక సంఘాల నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు. కన్నారంలో జరిగిన మే డే జండా ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా గ్రామీణ పేదలసంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జి.వేంకటాద్రి జండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పొన్నాల సమ్మయ్య, గ్రామీణ పేదల సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మొగిలిచర్ల వీరస్వామి, ఓ పి డి ఆర్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ మార్క వెంకటయ్య వేలేరు మండల నాయకులు కామ్రేడ్ రవీందర్, కామ్రేడ్ బొల్లం కనకయ్య, కామ్రేడ్ శనిగర ప్రశాంత, కామ్రేడ్ కోళ్ల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంలో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దామెర మండల కార్యదర్శి గోనెల గోపాల్, కనుకుంట్ల మల్లయ్య కావటి రాజయ్య ,భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు వైగాని సంపత్, జక్కుల శంకర్, రుద్రారపు రాజు, గోనెల సురేష్, కుమారస్వామి, నోటంకి రమేష్, పెంట లింగయ్య, మధు ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.





















పదవ తరగతి ఫలితాల్లో ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల ప్రభంజనం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో ఆయన మాట్లాడారు. పదవ తరగతి ఫలితాలలో 93 మంది విద్యార్థులకు 43 మంది విద్యార్థులు 9 జీపీఏ పైగా ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో ఇద్దరు విద్యార్థినులు జీ.వైష్ణవి రెడ్డి, సిహెచ్.మేఘన 10 జీపిఏ సాధించగా నలుగురు 9.8 జీపిఏ, ఏడుగురు 9.7 జీపిఏ, ఐదుగురు 9.5 జీపిఏ, తొమ్మిది మంది 9.3 జీపిఏ, పది మంది 9.2 జీపిఏ, ఆరుగురు 9.0 జీపిఏ సాధించినట్లు తెలిపారు. సబ్జెక్టు వారిగా తెలుగులో 34 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించగా, హిందీలో 17 మంది, ఇంగ్లీషులో 13 మంది, గణితంలో 29 మంది, జనరల్ సైన్స్ లో 37 మంది, సోషల్ లో 22 మంది విద్యార్థులు 10 జీపిఏ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో 10 జీపిఏ, 9.8 జీపిఏ సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ చిట్టిరెడ్డి హారిక రెడ్డి అభినందించి సన్మానించారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను కరెస్పాండెంట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవరెడ్డి, వెంకటేష్, అన్వేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజ్ మోహన్, రాకేష్, శరత్, శ్వేతా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని పీ ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పొనుగోటి అశోక్ కుమార్ అన్నారు.మండలం లోని ఎం పీ యు పి ఎస్ సోమారం పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న బయ్య శోభ ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల నోడల్ అధికారి జీ.లింగారెడ్డి,ఆ సంఘం మండల అధ్యక్షులు భూక్యా రాములు, ప్రధాన కార్యదర్శి వుగ్గె రమేశ్, రాష్ట్ర బాధ్యులు బమ్మెర కుమార్, కార్యకర్తలు నారాయణ రెడ్డి గారు, కన్న సాంబయ్య, నాసం శ్రీనివాస్, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రాజు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో ఆటో యూనియన్ సభ్యులు బుధవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ అధ్యక్షులుగా మల్యాల రాజు, ఉపాధ్యక్షులుగా బొంతల ఐలయ్య, కోశాధికారిగా వడ్లకొండ వెంకన్న, కార్యదర్శిగా సోముల భాస్కర్, సహాయ కార్యదర్శిగా కొంతం రాజు, ముఖ్య సలహాదారులుగా జన్ను శ్రీను, కమిటీ సభ్యులుగా బాలినే అశోక్, బొమ్మగాని రాకేష్, బాయి శెట్టి ప్రవీణ్, రాయపురం సురేష్, తన్నీరు రాకేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఉచిత యోగా శిబిరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ బాస్కెట్ బాల్ మైదానంలో ఆదివారం నుంచి ఉచిత యోగ, ధ్యాన శిక్షణ నిర్వహిస్తు న్నట్లు బండారి అష్టాంగ యోగ అసో సియేషన్ అధ్యక్షుడు మొగిలయ్య గురూజీ తెలిపారు. 7799027618 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిర కేంద్రం

నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని-కొమ్మాల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామస్తులు అందరూ ఉత్సాహంగా పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో భాగంగా 25 మంది పేషంట్ల కంటిలో శుక్లాలు వచ్చినట్లుగా ఆప్తమాలిక్ వెంకన్న తెలిపారు. కొమ్మల గ్రామస్తులు లయన్స్ క్లబ్ వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి యు ఎం మానస, రాంబాబు,సుమన్,ఆయా గ్రామాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నేటి రెడ్డి కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర ముఖ్యమంత్రి రెడ్డి కార్పొ రేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా గురువారం ఉదయం 10 గంటలకు కరీంనగర్ రోడ్డులోగల బీమారం చింత గట్టు కేఎల్ఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న రెడ్డి కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని హసన్‌పర్తి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు వీసం సురేందర్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పది సంవత్సరాల పోరాటం చేసిన గత ప్రభుత్వాలు పట్టించుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేలు నాయిని రాజేం దర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, దొంతి మాధవరెడ్డి, కడియం శ్రీహరి, మామిడాల యశ్విని రెడ్డి లు హాజరవుతారని ఆయన తెలి పారు. ఈ సభకు మండలంలోని అన్ని గ్రామాల రెడ్డి బంధువులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టిఆర్‌కె.రెడ్డి, పాడి మల్లారెడ్డి, మండల నాయకులు ఇన్గాల రాంరెడ్డి, మారుపాక వంశీరెడ్డి, చల్ల అమరేందర్‌రెడ్డి, ఎడెల్లి రాజిరెడ్డి, వెలుగటి నరేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని జె ఆర్ ఆర్ గార్డెన్లో నేడు నిర్వహించే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నరుకుడు రవీందర్ బుధవారం పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మరియు మన పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య హాజరుకానున్నట్లు తెలిపారు. కడియం కావ్య గెలుపు కోసం కార్యకర్తలను ఉద్దేశించి దళిత మాల మాదిగ అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని భారీ మెజారిటీతో గెలిపించి బుద్ధి చెప్పాలని దళిత మాల మాదిగ ఉప కులాలకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ లు సంకినేని ధర్మారావు,గొర్ల మల్లయ్య లు బుధవారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బ వ్యవసాయ కూలీకి తీవ్ర అస్వస్థత

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దామెరకు చెందిన గొర్రె కుమారస్వామి బుధవా రం మొక్క జొన్నలు పడుతున్న క్రమంలో తీవ్ర ఎండదెబ్బ తగలడంతో స్పృహ కోల్పోయాడు. వెంటనే 108కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్‌టెక్నీషియన్ విద్యాసాగర్, పైలెట్ రాజు సహాయంతో ప్రాథమిక పరీక్షలు నిర్వహించి డాక్టర్ మనీష్ సలహాల మేరకు వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలి : ఎమ్మెల్యే దొంతి



నవతెలంగాణ-నెక్కొండ

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలం లోని దీక్షకుంటకు చెందిన మాల సంఘం కుటుంబాలు బుధవారం బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేలా ప్రజలు ఓట్లతో దీవించాలని కోరారు. పార్టీలో చేరినవారిలో కారు కరుణాకర్, జమాండ్ల రంజిత్, మాజీ వార్డ్ మెంబర్ పోనుకంటి ఏసు, నాకెల్లి ఉప్పలయ్య, పరశురాములు, నాగేల్లి నరసింహ స్వామి, ముద్దు కొమ్మలు, భత్తుల కనకమ్మ కుమారస్వామి, కుండే ఐ లయ్య, పెంతల యాకయ్య, అందే మహేందర్‌తోపాటు 50కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరి క బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేశామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి రాచకొండ రఘు, కెవి సుబ్బారెడ్డి, రావుల మైపాల్ రెడ్డి, మెర్గు కుమారస్వామి, నాయకులు పులి నవీన్, రాంబాబు, కొండల్ రెడ్డి, చీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పంటలను ఎండబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-గీసుగొండ

రైతుల పంటలను ఎండబెట్టి వారి కళ్ళల్లో కన్నీళ్లు చూస్తూ చోద్యం చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ పై మండిపడ్డారు.మండలంలోని కొమ్మాల,సూర్య తండా,విశ్వనాధపురం,నందా నాయక్ తండ,దుశ్రుతండా, మచ్చాపురం,అర్జాతండా, అంతారం, ఎలుకుర్తి,ఆరేపల్లి, వరంగల్ మహానగర పరిధిలోని 15 వ డివిజన్ బొడ్డు చింతలపల్లి, మోగిలిచెర్ల,రెడ్డిపాలెం పోతురాజు పల్లి గ్రామాలలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.మండలంలోని కొమ్మాల,సూర్య తండా,విశ్వనాధపురం,నందా నాయక్ తండ,దుశ్రుతండా, మచ్చాపురం,అర్జాతండా, అంతారం,ఎలుకుర్తి,ఆరేపల్లి, వరంగల్ మహానగర పరిధిలోని 15 వ డివిజన్ బొడ్డు చింతలపల్లి, మొగిలిచెర్ల,రెడ్డిపాలెం పోతురాజు పల్లి గ్రామాలలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆయన అన్నారు.దేవుళ్ళ పైన ప్రమాణాలు చేస్తూ మరోసారి ప్రజలను మోసం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేశారని చల్లా ముక్త కంఠంతో అన్నారు.ఉచిత విద్యుత్ అనేది సగం లబ్ధిదారులకు కూడా చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణను తెచ్చుకున్నది అభివద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వంమే అని అన్నారు.కాంగ్రెస్,బిజెపి మాయమాటలు నమ్మి మరోసారి ప్రజలు మోసపోవద్దని టిఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి డాక్టర్ సుధీర్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు,మండల అధ్యక్షులు వీరగోని రాజకుమార్,మండల కార్యదర్శి చల్ల వేణుగోపాల్ రెడ్డి,నాయకులు పుంద్రు జైపాల్ రెడ్డి,ముంత రాజయ్య,గుగ్రం రఘు,జక్కు మురళి,బోడకుంట్ల ప్రకాష్,అంకతి నాగేశ్వర్ రావు,డొల్లే చిన్నిగొనె మల్లారెడ్డి,కార్పొరేటర్ ఆకులపల్లి మనోహర్,సొసైటీ చైర్మన్ దొంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేరంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి

సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రైల్వే రంగ ప్రైవేటీకరణ పై పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎం.చుక్కయ్య పిలుపునిచ్చారు. ప్రజాధనంతో,కార్మికుల కష్టంతో, దశాబ్దాల తరబడి కృషి చేసిన ఫలితంగా రైల్వే రంగ ఆస్తులు లక్షల కోట్లు విలువైనవిగా తయారయ్యాయని ప్రజా సంపదను కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్లలో వివేక్ దేవ్రయ్ కమిషన్ సిఫారసుల మేరకు రైల్వే రంగాన్ని మొత్తం ప్రైవేటీకరణ చేయడం కొరకు మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదనిరైల్వే రంగాన్ని ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు కర్షకులు, సమస్త ప్రజానీకం పోరాడాలని బుధవారం రోజున కాజీపేట సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆఫీస్ వద్ద, ఎలక్ట్రికల్ లోకో షెడ్ బ్రాంచ్ మజ్దూర్ యూనియన్ ఆల్ బ్రాంచెస్ నాయకుడు సదానందం అధ్యక్షతన జరిగిన మే డే కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏం చుక్కయ్య పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో మోడీ అధికారం చేపట్టిన వెనువెంటనే నీతి ఆయోగ్ లో సభ్యుడైన వివేక్ దేబ్రాయి అధ్యక్షతన రైల్వే రంగంలో మొబలైజేషన్ ,రిసోర్స్,రీస్ట్రక్చర్ ఇలా పలు విధానాపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి రైల్వే బోర్డు నియమించారు అన్నారు 2014లో వేసిన వివేక్ దేబ్రాయి కమిటీ సిఫారసులు రైల్వే రంగం మొత్తాన్ని ప్రైవేటీకరణ దిశగా చేసే విధంగా ఉందని, భారత రైల్వే రంగానికి అత్యంత ప్రమాదకర మైనటువంటి సిఫారసులని ప్రసంగించారు. ప్రధానంగా రైల్వే రంగాన్ని నాలుగు ముక్కలు చేశారని ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టారని అన్నారు. 2017లో ప్రత్యేక కేంద్ర ప్రభుత్వ రైల్వే బడ్జెట్ ను సాధారణ బడ్జెట్లోకి మార్చడానికి కూడా వివేక్ దేబ్రాయి కమిటీ సిఫారసులేనని చుక్కయ్య అన్నారు. ముఖ్యంగా భారతీయ రైల్వే లను ముక్కలు ముక్కలుగా విభజించి కార్పొరేట్లకు అనుగుణంగా ప్రైవేటీకరించడం భారత రైల్వే ల వినాశనానికి ,సామాన్య ప్రజానీకానికి తీవ్ర నష్టానికి దారి తీసే విధంగా ఉందని, ఇది కేంద్ర మోడీ ప్రభుత్వం రైల్వే లను అమ్మకానికి ఎంచుకున్న మార్గమని అన్నారు బిజెపి అనుసరిస్తున్న విధానాలు రైల్వే రంగాన్ని ఆధానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టడానికి ఉపయోగపడే విధంగా ఉందన్నారు. రైల్వే రంగంలో కొన్ని కీలక విభాగాల్లో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెట్టడం దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు మోడీ ప్రభుత్వం అనేక అబద్దాలను ప్రచారం చేస్తు రైల్వే రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం వల్ల భద్రత పెరుగుతుందని, ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలు సమకూర్తాయని, కార్మికులకు ప్రజలకు మేలు జరుగుతుందని పసలేని వాదనలు చేస్తున్నారు అన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం రైల్వే రంగాన్ని ప్రైవేట్ కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టడానికి చేస్తున్న కుట్ర తప్ప మరొకటి కాదని చుక్కయ్య ఈ మేడే ఉత్సవ కార్యక్రమాల్లో ప్రసంగించారు. ఇండియన్ రైల్వేస్ ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతంగా పనిచేసేటువంటి రైల్వేలుగా పేరుగాంచాయని, వాటికి మరిన్ని మౌలిక వసతి సౌకర్యాలు కల్పించి, కార్మికులపై పనివారం పడకుండా లక్షలాది పోస్టులను భర్తీ చేసి మరింత ఉన్నత స్థాయిలో అభివద్ధి చేయాల్సినటువంటి బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉన్నది కానీ దీనికి విరుద్ధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం రైల్వే రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని, ఈ ప్రైవేటీకరణ కుట్రలను కుతంత్రాలను రైల్వే కార్మికులంతా ప్రతిఘటించాలని చుక్కయ్య కార్మికులను కోరారు. రైల్వే రంగం అమ్మకానికి సిద్ధం లేదనికార్మిక ప్రజా పోరాటాలు నిర్మించి రైల్వే రంగాన్ని కాపాడుకోవాలని, అందుకు రాబోయే రోజుల్లో బలోపేతమైనటువంటి ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటాలు జరపాలని చుక్కయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ఆల్ ఇండియా జాక్ అధ్యక్షులు సాయిని నరేందర్ మజ్దూర్ యూనియన్ నాయకులు వేద ప్రకాష్ , కాజీపేటలో గల ఆరు బ్రాంచ్ ల చైర్మన్లు, సెక్రటరీలు, ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు రవీందర్, రైల్వే ఇన్స్టిట్యూట్ సెక్రటరీ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలో ఉత్తమ పత్తి యాజమాన్య పథకం నవక్రాంతి,కేశవపూర్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సిబ్బంది రఘు, మౌనిక,లత పాల్గొన్నారు. వంగ రఘు మాట్లాడుతూ, రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకొని నేల ఆరోగ్యస్థితి తెలుసుకోవడం కోసం, నేలలో ఉన్న నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి స్థూల పోషకాల సామర్థ్యం తెలుసుకొని వాటి ఫలితాలు ఆధారంగా శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులో సూచించిన పద్ధతులు పాటిస్తూ, ఎరువులు వాడుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ రైతులు 50 మంది వరకు పాల్గొని భూసార పరీక్షలు చేయించుకున్నారు. ఇప్పటి నుండి 10 రోజుల వరకు ఎల్కతుర్తి మండలంలోని (బీసీఐ) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం ప్రాజెక్టు నిర్వహించే గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహిస్తామని తెలుపడం జరిగింది.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గీసుగొండ



మండలంలోని అరెపల్లి గ్రామానికి చెందిన మారుపాక రాణి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించింది. విషయాన్ని తెలుసుకున్న సమాజ సేవకుడు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని కిషోర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్,కందికొండ రాజు,జన్ను రమేష్,తోట కమలాకర్,మర్రి క్రాంతి,ఎంబాడి రాజమౌళి,కంచె సుమన్ శ్రావణ్ సతీష్ బాబురావు, శ్రీనివాస్, శ్యాం,మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తే కేసులే

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలపల్లి గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ఒక జెసిబి ని రెండు టిప్పర్ వాహనాలను దామెర ఎస్సై కొంక అశోక్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

మేడే స్ఫూర్తితో మోడీ సర్కార్‌ను కూల్చేయండి



నవతెలంగాణ-నర్సంపేట

మేడే స్ఫూర్తితో కార్మిక, కర్షక, కూలీల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని కూల్చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య సమ్మయ్య అన్నారు. మండలంలోని ఇటుకాలపెల్లి గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. సీపీఐ(ఎం) నాయకులు పెండ్యాల సారయ్య మేడే జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ దేశంలోని కార్మికవర్గం, రైతులు, వ్యవసాయ కూలీలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం శ్రమజీవులను అనేక రూపాల్లో పీల్చుక తింటుందన్నారు. పన్నుల రూపంలో లక్షల కోట్లను వసూళ్లు చేసి బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని విమర్శించారు. లక్షల కోట్ల రుణాలను ఎగొట్టిన కొమ్ముకాస్తూ పెటుబడిదాలకు దాసోహంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. అప్పుల బాధల్లో ఉన్న రైతుల రుణాలను మాత్రం మాఫీ చేయడానికి చేతులు రావడం లేదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌ల రూపంలో తీసుకొచ్చి తీరని అన్యాయం చేసిందన్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా చేసిందని తెలిపారు. దీన్ని వ్యతిరేకిస్తూ పోరాడి హక్కులను సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ఎస్‌కే. అన్వర్, నాయకులు మంకాల శ్రీనివాస్, బస్కె మొగిళి, గోనె మల్లారెడ్డి, నీరెడ్డి పాలకొమురు. దేశం రాములు, ఇండ్ల కొమ్మాలు, ఆధారపు విజయ్ బాబు, జన్ను బాబు, దేశం నగేష్, వంగల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో..

మండలంలోని లక్నెపెల్లి, మహేశ్వరం, నాగుర్లపల్లి, భానోజీపేట, ఆకుల తండాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొరబోయిన కుమారస్వామి మేడే జెండా ఎగరవేసి మాట్లాడారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రద్దు చేసి ద్రోహం చేసిందన్నారు. ప్రతి యేటా రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తామని చెప్పి ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌగా ప్రయివేటు వ్యక్తులకు అమ్మేసిందన్నారు. దాని ఫలితంగా అనేక మంది కార్మికులకు పనిలేకుండా చేసిందన్నారు. హామీలను అమలు చేయకుండా ప్రజలను పక్కదోవ పట్టించేందుకు కులం, మత పేరిట విద్వేషాలను రెచ్చకొడుతుందని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తిప్పికొట్టి బుద్ధి చెప్పాలి కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శిలు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీలో ఆర్డిఎఫ్ కల్లెడ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-పర్వతగిరి

బుధవారం విడుదలైన పదో ఫలితాలలో మండలం లోని కల్లెడ ఆర్ డి ఎఫ్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఫలితాలతో విజయభేరి మోగించారు.మొత్తం 34 మంది విద్యార్థులతో 100% ఉత్తీర్ణత సాధించారు. వారిలో ఎస్. రాజేష్ 10/10 జీపీఏ తో మండలంలో మొదటి ర్యాంకు సాధించి సరికొత్త చరిత్ర సష్టించారు. ఇంకా మరెంతో మంది విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్ పాయింట్స్ తో సత్తా చాటారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ అశోక చారి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉప ప్రధానోపాధ్యాయులు మహేందర్, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్ఎస్‌సీ ఫలితాల్లో పర్వతగిరి హైస్కూల్ హవా

నవతెలంగాణ-పర్వతగిరి

బుధవారం ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రం లోని జెడ్పీ ఎస్ ఎస్ విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభ తో విజయ ఢంకా మోగించారు.పాఠశాలకు చెందిన బాసాని శశి 9.0,భూక్యా నవ్య 9.0, గుగులోతు ఆదర్శ్ 9.0 జీపీఏ సాధించినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పాక రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

పోలేపల్లి లక్ష్మయ్య మృతికి నివాళులు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన కమ్యూనిస్టు నాయకుడు పోలెపల్లి లక్ష్మయ్య మరణం పార్టీకి కమ్యూనిస్టు నాయకులకు ఎంతో లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య అన్నారు. రెడ్లవాడలో లక్ష్మయ్య మృతదేహంపై పూలమాలవేసి పార్టీ నాయకులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ లక్ష్మయ్య చిన్ననాటి నుండి కమ్యూనిస్టు భావాలను పునికి పుచ్చుకొని సిపిఎం పార్టీ కార్యకర్తగా, నాయకునిగా, రెడ్లవాడ గ్రామంలో ఆనాటి భూస్వామ్య వర్గాలకు నిలయం, పేద ప్రజలపై గ్రామం లో భూస్వాములు, పెత్తందార్లు సాగిస్తున్న దాడులకు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొదట వ్యవసాయ కార్మిక సంఘం, పాలేర్ల సంఘం నిర్మాణం చేశారని ఆయన సేవలను గుర్తు చేశారు. కామ్రేడ్ లక్ష్మయ్య అనారోగ్యంతో మృతిపట్ల సిపిఎం పార్టీ ప్రగాఢ సంతాపం ను ప్రకటిస్తు కామ్రేడ్ శ్యాంసుందర్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ చేస్తు నివాళులర్పించారు.

నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు నన్ను గుర్తించి నాపై నమ్మకంతో నియోజకవర్గ మైనారిటీ సెల్ నాయకుడిగా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యేయకు కృతజ్ఞుడుగా ఉంటానని మహమ్మద్ అంజాద్ తెలిపారు. బుధవారం ఆరేపల్లి లో జరిగిన చేరికల కార్యక్రమంలో వివిధ పార్టీల నుండి సుమారు 500 మంది కార్యకర్తలు మహమ్మద్ అంజాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అంజాద్ లాంటి యువకులు ఇంత చురుకుగా పాల్గొనడం పార్లమెంట్ ఎన్నికలకు శుభసూచకం అన్నారు. వరంగల్ పార్లమెంట్ సీటును ఖచ్చితంగా కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలో సిపిఎం, సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అశోక్‌నగర్ గ్రామంలో బుధవారం పార్టీ జెండా ఎగురవేసి మే డే వేడుకలు ఘనంగా నిర్వహించి కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముంజాల సాయిలు మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికుల హక్కులను కాపాడుకోవాలని అన్నారు. కార్మికులు రోజులో ఎనిమిది గంటలు పని, వెట్టి చాకిరి నుండి విముక్తి, కనీస హక్కుల కోసం కార్మికులు చేసిన వీరోచిత పోరాటమే మేడే గా రూపొందిందని అన్నారు. ఈ కార్యక్రమాలలో తిరుపతి, రాములు, సుధాకర్,రమేష్,చంద్రు, పి రాములు,లతో పాటు సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్ పాషా ఉపాధ్యక్షులు నాగేలి ఉపేందర్ కార్యదర్శి గుగులోత్ బిక్షపతి ప్రచార కార్యదర్శి బోడ వీరన్న మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ మహిళా ఉపాధ్యక్షురాలు ఎర్ర సోమక్క సూర రాజు. అందె విజయ్. బోడ శంకర్ కవిత తేజావత్ రాములు ఐలన్న నరసింహ మాణిక్యం బిక్షపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో మతోన్మాద బీజేపీకి గుణపాఠం చెప్పాలి








నవతెలంగాణ-నర్సంపేట

మేడే అందించిన స్ఫూర్తితో కార్మికులు ఎన్నికల్లో మతోన్మాద బీజేపీకి గుణపాఠం చెప్పాలని సీఐటీయు జిల్లా నాయకులు అనంతగిరి రవి అన్నారు. బుధవారం పట్టణంలో సీఐటీయు ఆధ్వర్యంలో రుద్రారపు పైడయ్య అధ్యక్షతన మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 44 కేంద్ర చట్టాలను కాలరాస్తూ కార్మికులకు కనీసం పని భద్రత లేకుండా చేస్తుందన్నారు. హక్కులకై పోరాడేందు యూనియన్ ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛ లేకుండా చేసిందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్పోరేట్ యజమానులకు అనుకూలమైన చట్టాల సవరణలు చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అప్పగించిందని విమర్శించారు. వీటన్నింటిని కప్పిపుచ్చుకునేందుకు ప్రజల్లో మత భావాలను పెంపొందించి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. కార్మికులు ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు కందికొండ రాజు, ఓదెల చంద్రయ్య, దేవన్‌ల రాంబాబు, లక్క నరేందర్, అడప వేణుగోపాల్, నెలకంటి కుమార్, పులిచేరి గోపి, పాలకుర్తి మధు, పెరుమండ్ల సాంబయ్య, జగన్నాథం కార్తీక్, ఎండీ.మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ, బీఆర్‌టీయూ, ఎంసీపీఐయుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మేడే జెండా ఎగరవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యులు అక్కపెల్లి రమేష్, జిల్లా సమితి సభ్యులు గడ్డం యాకయ్య, మిర్యాలపురం గోవర్ధన్, పాల కవిత, ఇల్లందుల సాంబయ్య, ఐత యాకూబ్, వడ్లకొండ స్వామి, సోములు మమత, శైలజ, మంజుల, పిట్టలసతీష్, గోనె యువరాజు, కొల్లూరి లక్ష్మీనారాయణ, పాలడుగుల భాస్కర్, వడిచర్ల శ్రీనివాస్, పెరుమండ్ల రవి, మాదాసి నర్సింగరావు, సమయ్య, మేడిద శ్రీనివాస్, సాంబమూర్తి, గాండ్ల రాములు, అనిల్ అల్వాల రాజు, బొచ్చు భాస్కర్, గజ్జల మహేందర్, పెద్దారపు రమేష్, కుసుంబ బాబురావు, మహమ్మద్ రాజా సాహెబ్, కొత్తకొండ రాజమౌళి, ఉప్పుల పద్మ, ఎండీ.మసూక్, కుక్కల యాకయ్య, మోటం సురేష్, బండారు మల్లేశం, జన్నుజమున, గణిపాకబిందు, ఈర్ల రాజు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలం లోని వడ్లకొండ లో మే డే సందర్భంగా బుధవారం జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండలం మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి, వల్లందాసు కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వల్లందాసు రామచందర్, చెన్నూరి వెంకటేశ్వర్లు, రాసూరి రాజు, వల్లందాసు రవి(మిల్లు), దాడి సదానందం, దాడి కుమారస్వామి, ఎన్ రవి, అమడగాని వీరస్వామి, సుధాకర్, ఎన్ ఎల్లయ్య, కుమారస్వామి, వి సాయిలు, వి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. చింత నెక్కొండలో గటిక మల్లయ్య ఆధ్వర్యం లో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నారంషరీఫ్‌లో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ ఆధ్వర్యం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మే డే వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అరూరి ..

మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వడ్లకొండ లో బీజేపీ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ వేడుకల్లో పాల్గొని ఎర్ర బ్యాడ్జీ ధరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కార్మికులు వారి జీవితాలను ధారబోయడం వల్లే ప్రపంచ పురోగతి సాధిస్తున్నామని,కార్మికుల శ్రమే మన దేశ సంపద అని అన్నారు.

చెన్నారావుపేట : మండల పరిధిలోని కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షుడు గుర్రం బిక్షపతి సిపిఎం మండల మహిళా అధ్యక్షురాలు శారద ఆధ్వర్యంలో బుధవారం మేడ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారి పై కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిక్షపతి మాట్లాడుతూ, శ్రమజీవుల చెమట చుక్కలకు స్మరణం చేస్తూ కార్మికులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలో బుధవారం కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడే వేడుకల్లో భాగంగా ఊరూరా, వాడవాడలా ఎర్రజెండాలు రెపరెపలాడాయి. కార్మిక కర్షక కమ్యూనిస్టు నాయకులు మేడే వేడుకలను ఘనంగా చేపట్టారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించి అరుణ పతాకాలను ఎగురవేశారు. మండల కేంద్రంలో హైస్కూల్ కూడలిలో దివంగత ప్రముఖ కమ్యూనిస్టు నేత స్వర్గీయ కామ్రేడ్ బూర్గుపల్లి లక్ష్మయ్య స్మారక స్థూపం ఎదుట సిపిఎం,ఎంసిపిఐ పార్టీల నేతలు ఎర్ర జెండాలను ఎగురవేసి నివాళులర్పించారు. నెక్కొండ ప్రాంతంలో బూర్జువా భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాలకు అండగా, బడుగు బలహీన వర్గాల పోరాటంలో మమేకమైన లక్ష్మయ్య తుదిశ్వాస విడిచే వరకు ఆయా వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచారని సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, సిఐటియు గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈదునూరి వెంకన్న , అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఈదునూరి యాకూబ్ లు అన్నారు.లక్ష్మయ్య ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలిపెట్టి మూడు దశాబ్దాలపాటు వామపక్ష ఉద్యమంలో మమేకమై రాజీలేని పోరాటాలు ఎన్నో చేశారన్నారని గుర్తుచేశారు. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినప్పటికీ బడుగు బలహీనవర్గాల కోసం చివరిదాకా పనిచేసిన లక్ష్మయ్య వ్యక్తిత్వం చిరస్థాయిలో నిలుస్తుందని, లక్ష్మయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష సంఘాల నాయకులు, ఎంఆర్పిఎస్ నాయకులు, గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘ నాయకులు నరేష్, సురేష్, మధుసూదన్, జామల్ , ప్రకాశం, మదర్, కుమారస్వామి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీకి బుద్ధి చెప్పాలి

నెక్కొండలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఘనంగా 138వ మేడే దినోత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక రక్షణ చట్టాలు, హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వచ్చే లోకసభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ నాయకులు కత్తుల కొమురయ్య, మనబోతుల మల్లన్నలు పిలుపునిచ్చారు. మండల కేంద్రం, దీక్షకుంట్ల, సీతారాంపురం గ్రామాల్లో 138వ మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎర్రజెండా ఎగురవేసి, చికాగో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మనుబోతుల రాజు, మండల వెంకటేష్, బండారి తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు:

నెక్కొండలోని అంబేద్కర్ సెంటర్లో, పనికర గుడిసెల దగ్గర ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు, సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు జెండాను ఆవిష్కరించారు. ఏఐటియుసి అనుబంధ సంఘాలు రెయిన్బో పెయింటర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఈదునూరి అనిల్, అంబేద్కర్ సెంటర్లో గుమస్తాల యూనియన్ అధ్యక్షులు రామారపు లింగయ్య, అండర్ బ్రిడ్జి బస్టాండ్ కూడలిలో ట్రాన్స్పోర్ట్ హమాలి సంఘం అధ్యక్షులు రామారావు రఘు వ్యవసాయ మార్కెట్ ముందు మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైదం రాజు, లైశెట్టి వినయ్, మాంకాల మధు, కందిక శ్రీనివాస్, అజయ్, కళ్యాణ్, దంతాల శ్యామ్, తాటికాయల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కొమ్మాలలో సిపిఎం పార్టీ మండల నాయకులు తోగేటి బ్రహ్మాచారి, గంగదేవపల్లిలో చల్ల మల్లయ్య సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోగేటి బ్రహ్మాచారి మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికుల వెట్టిచాకిరికి వ్యతిరేకంగా గంటల పని హక్కు కోసం 1886లో కార్మికుల సంఘం పోరాడి విజయం సాధించారు. ఈ ఎనిమిది గంటల పని హక్కు కోసం ఎంతోమంది ఉద్యమకారులు ప్రాణాలు కోల్పోగా ఎనిమిది గంటల పని హక్కు చట్టం ప్రపంచవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు బిజెపి దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా చేయబోతుందని కార్మికులు రైతులు ప్రజల్లోకి కోరేది ఇండియా కూటమి అయిన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యం అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జక్కుల వెంకన్న బండి కొమ్మలు సిఐటియు నాయకులు ధూపాకి రాజు గోరుకంటి రమేష్ కుమారస్వామి మాదాసి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో...

హసుమకొండ : అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో న్యూ శాయంపేట కందుల బండ భూ పోరాట కేంద్రం వద్ద మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్ జండా ఆవిష్కరణ చేశారు. అలాగే న్యూ శాయంపేట బస్టాండ్ చౌరస్తా సెంటర్లో మండల కమిటీ సభ్యులు, వస్కుల మల్లేశం జండా ఆవిష్కరించగా ముఖ్య అతిథిగా హాజరైన మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ కార్మికులకు ఒక రోజు కార్మిక డేగా ప్రకటించడం, సెలవుగా అంతర్జాతీయంగా గుర్తించబడం అంటే కార్మికులు చేసిన త్యాగాల ఫలితంగానే ఈరోజు కార్మిక దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు 18 గంటల పని విధానం ఒక రోజులో అమలు జరుగుతుండగా వెట్టి చాకిరీలో మగ్గిపోయి నిద్ర, ఆహారాలు సరిగా లేక ఆరోగ్యాలు క్షీణించి, భార్య పిల్లలతో గడిపే టైం లేక బానిస వ్యవస్థ గా ఆ రోజు కార్మికుల్ని పీడిస్తున్న పెట్టుబడిదారీ వర్గానికి వ్యతిరేకంగా, కార్మికులంతా ఐక్యమై, ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప అని నినదించిన ప్రపంచ మహామేధావి, మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త పెట్టుబడి దారి దోపిడీ పద్ధతులను కార్మికులకు సిద్ధాంతపరంగా వివరించిన కార్ల్ మార్క్స్ గారిని ఆదర్శంగా తీసుకుని, 1886 వ సంవత్సరంలో ఎనిమిది గంటల పని విధానం కావాలని షికాగో నగరంలో భారీ ఎత్తున మే ఒకటవ తేదీన భారీ ప్రదర్శన నిర్వహించి మే ఒకటవ తేదీని తమ హక్కుల దినంగా ప్రకటించి, ఆ ప్రదర్శనలో వేలాది కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించారని అన్నారు.

కార్మికుల రక్తాల సాక్షిగా ఎర్రజెండాను ఎగరవేస్తున్నామని అనేకమంది కార్మికుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మికుల హక్కుల్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను సవరించి నాలుగు కోడులుగా విభజన చేసి, కార్మికులకు న్యాయపరమైన సమ్మె హక్కు, యూనియన్ పెట్టుకునే స్వేచ్ఛ, యాజమాన్యంతో చర్చలు, వేతన సవరణ, బోనస్, ఓవర్ టైం డ్యూటీ కి అలవెన్స్, హెల్త్ అలవెన్స్, ఇతర అలవెన్సు కుదించి, యాజమాన్యాలకు మాత్రమే హక్కుల్ని కల్పించి కార్మికులను మళ్లీ 1886లాగా వెట్టి చాకిరి చేసే బానిసలుగా మార్చడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో దండు దయాకర్, కొట్టి శివ, మదన్, లలిత, విమల, కల్పన, ఉమా, రేణుక, ఉష, కంచర్ల సరూప, పద్మ, రాజేశ్వరి, లక్ష్మి, బంగారి, కోమల, సుగుణ, కళావతి, అరుణ, శిరీష, కమ్మరి అశోక్, రాజు, చిట్టి బాబు, వెంకటేష్, రాము, భూక్య చందు, లావుడియా లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసుల సంఘం ఆధ్వర్యంలో

బుధవారం138వ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గుడిసేవాసుల సంఘం ఆధ్వర్యంలో 31వ డివిజన్ సూర్జిత్ నగర్ వద్ద మేడే జెండాను గుడిసె వాసుల సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగరేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గుడిసేవాసుల సంఘం అధ్యక్షులు కారు ఉపేందర్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జన్నారపు సారయ్య, దావుపాటి వెంకన్న, పోచయ్య వక్కల , రఘు కుమారస్వామి కన్నూరి శ్రీనివాస్ మునిగాల చేరాలు వెంకటమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

10

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్

గురువారం | మే 2, 2024 | www.navatelangana.com

అన్ని దానాల్లో.. అవయవదానం గొప్పది : పరకాల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

అన్ని దానాల కంటే అవయవ దానం చాల గొప్పది అని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం జిల్లా అధ్యక్షుడు పరకాల రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ యువ నేత యాళ్ల మురళీధర్ రెడ్డి 40వ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.అందులో భాగంగా యాళ్ల మురళీధర్ రెడ్డి, ఆయన తల్లి వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పాలత రెడ్డిలు వారి అనుచరులు భరత్, జెన్నె నవీన్, జిట్టబోయిన వంశీ తదితరులు అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు పరకాల రవీందర్ రెడ్డికి వారు తమ అంగీకారపత్రాలను అందచేశారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పీవీ ప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ ముమ్మరంగా చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాళ్ల సాధన, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి, సీనియర్ వైద్యులు డాక్టర్ వి.జగన్మోహన్ రావు, గోపాల్ ఝువర్, దీపక్ ఝువర్, లయన్స్‌క్లబ్ సెక్రటరీ నాయిని శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్,డౌలాగర్ శంకర్, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి,జమ్ముల హేమలత, అంబాల శివకుమార్, కె.నీలేష్ రాయ్, మాలిని రంగారెడ్డి, కొచ్చెర్ల సూచన్ రాయ్, మొగిలి దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం : 'సాధినేని'

బయ్యారం : సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బుధవారం బయ్యారంలో మేడే సందర్భంగా కాచినపల్లి అమరవీరుల స్థూపంపైన కొదుమూరి వీరభద్రం,విజయలక్ష్మిట్రైల్స్ స్థూపంపై బానోతు శంకర్, తెలంగాణ అమరవీరుల స్థూపం పైబీరెడ్డి సంగన్న,గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంపై రామగిరి భిక్షం, తుడుం రామయ్య స్తూపంపై తుడుం వీరభద్రం జెండాలుఎగర వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడారు. కేంద్రం అనుసరిస్తున్న హిందూ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, ఏపూరి వీరభద్రం, నేతకాని రాకేష్, కొదుమూరి వీరభద్రం, కోడుమూరు నాగేశ్వరరావు, బిరెడ్డి సంగయ్య, కూనూరు యుగంధర్, ఏనుగుల మురళి, కేస మునిందర్, మంగిలాల్, మహేష్, పొన్నం శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్టూ ఆధ్వర్యంలో ఎగిరిన ఎర్రని మేడే జెండాలు...

మండలంలోని ముకుందాపురం, బయ్యారం ఏరియాలలో పెంకు ఫ్యాక్టరీలలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇల్లందు మండలం ముకుందాపురం, నెహ్రూనగర్,వడ్డుగూడెం ఏరియాలలో ఉన్న రామ్మోహన, రామచంద్ర, ఉష, కళ్యాణి టైల్స్‌లలో యూనియన్ జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్(ఇఫ్టూ) రాష్ట్ర అధ్యక్షులు జే.సీతారామయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎం.డి రాసుద్దీన్ కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) నాయకులు బజారి, శ్రీనివాసు, రవి, రమేష్, లక్ష్మయ్య, శ్రీను, ఐఎఫ్టియు నాయకులు కొండపల్లి శ్రీనివాసు, టియుఎం చారి, బద్రు, లాలు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండలంలోని వెంకట్రాంపురంలో దొరన్న స్మారక భవనం ఎదుట హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో మేడే అరుణ పతాకాన్ని ఐఎఫ్టియు హమాలి యూనియన్ జిల్లా నాయకులు నందగిరి సత్యం ఆవిష్కరించగా రామచంద్రుల మురళి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజనల్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మేడే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తూముల నరసింహారావు, కమటం వీరయ్య, బొల్లం సోమక్క, కొండ సాయమ్మ, పోతుల నిరోషా, అజ్మీర రాజు, ఇస్లావత్ శ్రీను, ఇస్లావత్ రాము, మాలోతు రాంజీ, వెంకటమ్మ, వల్లాల బిక్షం, జంగిలి సత్యం పాల్గొన్నారు.

కార్మిక హక్కుల రక్షణకై పోరాడుదాం..

మండల కేంద్రంలో మరియు ఇస్లాపురంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అరుణ పతాకాలు ఎగరవేశారు. సిపిఎంఎల్ మాస్ లైన్ ఆఫీస్ ఎదుట జక్కుల యాకయ్య, తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూజ లచ్చయ్య, మెయిన్ రోడ్డుపై కాచినపల్లి అమరవీరుల స్థూపం వద్ద ఐఎఫ్టియు స్థూపం పై ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బిల్లకంటి సూర్యం జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద)డివిజన్ కార్యదర్శి జగ్గన్న, డివిజన్ నాయకులుఉమ్మగాని సత్యం, ఐఎఫ్టియు జిల్లా నాయకులు పూజలు లచ్చన్న, ఐఎఫ్టియు బయ్యారం బ్రాంచ్ నాయకులు గుర్రం పూర్ణ, భక్తుల ధనంజయ,చిన్నం రమేష్, కృష్ణ, జానీ, రాసమల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : మేడే వేడుకలు సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో కార్మిక ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ మంగక్క, ప్రకృత, ఉమా, అనిత, సువర్ణ, కవిత, మంజుల, రామక్కలు జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంసిపిఐ యూత్ పార్టీ ఆధ్వర్యంలో...

గూడూరు మండల కేంద్రంలో భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే నిర్వహించారు. గూడూరు మండల కేంద్రంలో బస్టాండ్‌సెంటర్, శివాలయంవీధి, చంద్రగూడెం, మచ్చర్ల, ఏపూరు సీతానగరం గ్రామాలలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బందెల వీరస్వామి, ఈసం రామయ్య కటకం బుచ్చిరామయ్య, గుండ గాని సత్తయ్య, తాడెం నరసయ్య, బండారి సత్యం నాగలి, రాములు అరకాల స్వామి, రంజిత్, శ్రీకాంత్, వెంకన్న, రాజు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లికుదురు : బైక్ మెకానికులను ప్రభుత్వమే ఆదుకోవాలని బైక్ మెకానిక్ మండల సంఘం అధ్యక్షుడు సంపత్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో మేడే కార్యక్రమాన్ని పురస్కరించుకొని జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, శ్రీకాంత్ యాకన్న సురేష్ పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-దేవరుప్పుల

బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల పది తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఈరోజు పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ యేసు రాజు, ఉపాధ్యాయ బృందం బుధవారం విద్యార్థులను శాలువాలతో సత్కరించి సన్మానించారు. ర్యాంకులు పొందిన విద్యార్థులలో కే.ఝాన్సీ భాయ్, టిహేమలత 10/10 జిపిఏ, సిహెచ్.యామిని, ఎస్.సుస్మిత, ఎస్.శ్రావ్య పి.శ్రీ నందిని 9.8/10 జిపిఏ సాధించి, నూటికీ నూరు శాతం ఉత్తీర్ణత సాదించిన అందరినీ అభినందించారు. నూతనఅవిష్కరణలకు బాలయేసుకే సాధ్యమని ఆయన అన్నారు



కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు.మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయని సత్యపల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్‌తో కలిసి మండల శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్‌ను మన మహబూబాబాద్ నియోజకవర్గంలోని ఉన్న ప్రతి కార్యకర్త కష్టపడి భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గ్రామాలలో కలిసికట్టుగా ఉండి ప్రతి గడప గడపకు వెళ్లి గ్యారంటీలను చూపించి ప్రభుత్వం చేపట్టినటువంటి పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు ప్రజల్లో ఉండాలని అన్నారు. కష్టపడ్డ వ్యక్తికి గుర్తింపు వస్తుందని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఏ గ్రామంలో ఎక్కువ లీడ్ వస్తే ఆ గ్రామానికి ఆ కార్యకర్త కష్టపడ్డా ఫలితం ఉంటుందని అన్నారు. ఫోటోలో ఫోజులు కాకుండా ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేయించే విధంగా కార్యకర్త సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల,గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.





బయ్యారం : ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న పిలుపు నిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు జనరల్ బాడీ సమావేశం స్థానిక వేజెళ్ల సైధులు రావు భవనంలో మండల కార్యదర్శి నంబూరి మధు అధ్యక్షతన బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో మండా రాజన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుండి ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మెర్గు వెంకన్న, చంటి, మోహన్, వళ్ళాల వెంకన్న, జుజ్జూరి శ్రీను, యాకూబ్, విజయ, మాడూరి వెంకన్న పాల్గొన్నారు.

గూడూరు : బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనవత్ రాధాలుఅన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. బలరాం నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ప్రచారం చేస్తున్నామన్నారు. వేంగంపేట, భూపతిపేట, గూడూర్ రాముల తండా గ్రామాలకు చెందిన వారు పార్లమెంట్ ఇంచార్జ్ దిలీప్,పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సూచన మేరకు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి,మైనార్టీరాష్ట్ర నాయకులు యాకూబ్ పాషా, సీనియర్ నాయకులు కంకటి ఉప్పలయ్య, వేం శ్రీనివాస్ రెడ్డి, కన్నబోయిన వెంకన్న, పెసర శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.



రమేష్ పై సస్పెన్షన్ కొనసాగుతుంది : చిట్ట వెంకన్న

నవతెలంగాణ-గూడూరు

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా రెబల్ అభ్యర్థిగా బరిలో నునావత్ రమేష్ సస్పెన్షన్ కొనసాగుతుందని, 39 గ్రామ పంచాయతీల గ్రామ కమిటీ అధ్యక్షులకు కాంగ్రెస్ మండలాధ్యక్షులు చిట్ట వెంకన్న తెలిపారు. మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. శాసనసభ ఎన్నికల్లో జరిగిన పరిణామాల నేపథ్యంలో రమేష్ సస్పెన్షన్ వేయగా మరల ఇప్పటి పార్లమెంట్ ఎన్నికల సమయంలో జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎవరికీ తెలియకుండా డిస్పేనరి కమిటీ అధ్యక్షుడు చిన్నారెడ్డి దగ్గరికి వెళ్లి మండల స్థాయిలో జరిగినటువంటి తప్పిదాలు ఉన్నాయని చెప్పి మాయమాటలు చెప్పి సస్పెన్షన్ ఎత్తివేస్తున్నటువంటి ఆర్డర్ కాపీని తెచ్చుకోవడం జరిగిందని, దానిపై స్పందించిన జిల్లా అధ్యక్షులు భరత్ చందర్‌రెడ్డి మరల వివరణ ఇవ్వగా 6 సంవత్సరాల సస్పెన్షన్ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. వివిధ సోషల్ మీడియాలో తన అనుచరులతో వైరల్ చేయడం జరుగుతుంది కావున అతనిపై సస్పెన్షన్ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టా వెంకన్న ప్రమేయం లేకుండా ఏలా పార్టీలో చేర్చుకుంటారని ప్రశ్నించారు. పార్లమెంట్ సభ్యుడు బలరాం నాయక్‌ని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకొని గూడూరు మండలంలో కాంగ్రెస్‌ని విచ్ఛిన్నం చేసి వారి ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిపై జిల్లా కాంగ్రెస్ పార్టీకి పిసిసి ఏఐసీసీకి ఫిర్యాదులు చేస్తామని పార్టీ క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, మాజీ ఎంపీపీరేగ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రవి సింగ్ రాథోడ్, రామ్ సింగ్ తండా మాజీ సర్పంచ్ మంగీలాల్, మండల నాయకులు బోయిన్పల్లి సతీష్ రావు,యాదవ్‌రెడ్డి, సమ్మటి శ్రీనివాస్, ఏదుల ఆదినారాయణ, మాదాస్ రమేష్, గడిల రమేష్, సెల్ మండలాధ్యక్షుడు ముత్యం లక్ష్మీనారాయణ, గూడూరు మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ కిషన్ నాయక్,సీనియర్ నాయకులు నాకెల్లి వీరస్వామి, యూత్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి సునీల్, హెచ్ మనోజ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం

- కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు సంచిత స్థానం కల్పిస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే రైతులకు రుణమాఫీకి సంబంధించి గుడ్ న్యూస్ చెప్పనున్నట్లు పేర్కొన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ వరంగల్ అభ్యర్థి కడియం కావ్యం భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ లో చేరిన వారిలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బందు వెంకన్న, దుర్శోజు హనుమచారి ఉన్నారు.కార్యక్రమంలో మండల ఇంచార్జీ విజయ్ పాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, మండల ఉపాధ్యక్షుడు మురళి గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెరుకు సత్యం, బానోత్ వెంకన్న, ఎండీ ముక్తార్ పాషా, ముత్తినేని సోమన్న, ఈరెంటి శ్రీనివాస్, కొండ్రాతి కొమరమల్లు తదితరులు పాల్గొన్నారు.

